జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • సంపాదకుడు: నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd No. H. NL.18
సంపుటి: 61 సంచిక: 5
2.2.1990
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్పీకర్ తొలగింపుకు ప్రయత్నం?

కేంద్ర - రాష్ట్ర రాజకీయాలు సాఫీగా సాగిపోవాలని మన ముఖ్యమంత్రి ఉద్దేశం. అందుకని కేంద్రం పెత్తనాలతో యుద్ధం చేయాలని చెన్నారెడ్డి సలహా యిచ్చారు. ఎత్తరాకన ఎన్నికలకు సన్నద్ధం అవుతున్నప్పుడు కేంద్రం డాక్టర్ చెన్నారెడ్డి సలహా పాటించలేకపోవచ్చు. కాని యుద్ధ ప్రాతిపదికపై పనులు చేసే చెన్నారెడ్డి, రాష్ట్రంలో కీలకమైన స్థానంలో నిమగ్నులయ్యారు. అందులో స్పీకర్ పదవి ఒకటి. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి రామారావుతో పేచీ పెట్టుకున్న పి. నారాయణరావు ఉదంతం అందరికీ తెలిసిందే. అయితే స్పీకర్ దిగిపోయేవరకూ ముఖ్యమంత్రిని నానాతిప్పలు పెట్టగలిగాడు. నారాయణరావు జరిగిందల్లో కూడా రామారావు అయనసర్దక పెళ్ళిమిలాతవంటిపరిస్థితిగదా! ఏదరకు పార్టీ మారినా, కనీసం సీటుకాని స్థితిలో పాపం. నారాయణరావు వంటింటి దిక్కులేని స్థితిలో పడ్డాడు.

నేడు శ్రీ పి. రామచంద్రారెడ్డి పరిస్థితి కూడా నారాయణరావును పోలివున్నది. జీవితంలో చాలిసార్లు పదవి వచ్చినా సుఖంగా అనుభవించే అవకాశం లేకుండా రామచంద్రారెడ్డి మానసికంగా యాతన పడుతున్నారు.

మెదక్ జిల్లాలో జానారెడ్డికి బద్ధవ్యతిరేకి అయిన రామచంద్రారెడ్డి, రాష్ట్రంలో చెన్నారెడ్డికి అనుకూలుడు కాదు. మారిన పరిస్థితుల్లో స్పీకర్ పదవిచ్చింది. అసెంబ్లీ హఠాత్తుగా వాయిదాచేసి రోశయ్య ప్రసంగంలో తెలుగుదేశాన్ని ఆదరించకుండా చేశారని చెన్నారెడ్డి ఇటువంటి స్పీకర్‌పై విరుచుకపడుతున్నారు. రామచంద్రారెడ్డిని స్పీకర్‌గా తొలగించకపోతే యిలాంటి చిరాకొస్తుందని కప్పదని జానారెడ్డి ప్రయత్నాలు చెన్నారెడ్డికి చెబుతున్నాడు.

రామచంద్రారెడ్డికి ముఖ్యమంత్రిపదవియిస్తే ఒక పట్టువచ్చినట్లవుతుందని మరికొందరు చెబుతున్నారు. ఈ ఉదంతంలో స్పీకరుకు అనుకూలుడు కనిపించడంలేదు. కనుక ఈ రాజకీయకలహం రాజుకుంటూనేవుంటుంది. ఎలా ముగియనున్నదో చూడాలి.

ఎగబడ్డారు పదోకపోస్టు తెచ్చుకోవాలని సిపాయిలు చేయడుకుంటున్నారు. కాని నేషనల్ ఫ్రంట్ ఒకవర్గాన్ని తొలగడం లేదు. ఎన్. టి. రామారావుద్వారా వస్తేనే కిందుదేవతా నెల్లూరు చన్నారు. ఇంకో మూడు 'అన్న' గారంటే లోన గౌరవం

రాజధాని రాజకీయాలు

మా ప్రత్యేక విలేఖరి

వున్నా లేకున్నా పైకి మాత్రం భక్తి వున్నట్లు నటించే వారు వటనటాలున్నారు. రాజకాలనతోమాత్రం అన్నగారికి సన్నిహితులుగా ఎవరూ కనిపించడం లేదు "అధికారాంతమున చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్" అన్నట్లు అబిడ్స్ నివాసం, గండిపేట నారారం కుటీరం వెంటెంటియాయి ఒంటరి

నాటి చంద్రబాబు అంతరంగికులే నేడు చెన్నారెడ్డికి ఆత్మీయులు!

రామారావు నివాసంలో పోజాకు జరిగిన వారు లేరు.

తెలుగుదేశానికి వ్యాపారాలు అలాగే వుంది. మీకో ముఠాకొట్లాటలవలన పీలిక తెచ్చి, ఓట్లుపోగొట్టుకొనే ఆలోచనలో అన్న నేడికి వుండవలన, యీ వయస్సులో అయన నెద్దుకునేదేమి లేదంటున్నారు!

ప్రతిపక్ష నాయకుడుగా ఎన్. టి. రామారావు "విశ్వామిత్ర" సినిమా షూటింగ్‌లో బిజీగావున్నారు. అందుకని అయన ఉత్తరాది, దక్షిణాది పర్యటనలు చేస్తూ, బొంబాయి షూటింగులలో నిమగ్నులయ్యారు. తోగదతీసిన "విశ్వామిత్ర" సీరియలు ఎన్నికలకోసంకాగా, ఇప్పుడు 'హిట్' కావాలని ప్రయత్నిస్తున్నారు.

ఉలోగా తెలుగుదేశంలో పదవులు అనుభవించి పోగొట్టుకున్నవారు ఢిల్లీకి

ఉపేంద్ర యిటీవల బెంగాల్‌కు మూడు పర్యాయాలు వెళ్ళినప్పుడు బెంగాలీలో అనర్గళంగా ఉపన్యాసాలు చేశారు. ఒకసభలో అలాంటి ప్రసంగం తరువాత వచ్చిన బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు వచ్చి ఉపేంద్రను కౌగలించుకునేసరికి, అదంతా పూహలకు దారితీసింది. రాజ్యసభ సీటుకే ఉపేంద్ర తిప్పలు పడుతున్నాడని వదంతి రాగా, కాదని చెప్పుకోడానికి ఆయన పాట్లు ఇంతా తంటాలాడు. ఒద్దరు అల్లుళ్ళు ప్రకటనలు చేసి ఉపేంద్రకు సీటు ఖాయం అంటున్నారు. రామారావుకు ఉపేంద్ర కుంపటి పెడతాడని ఒకవర్గం ప్రచారం చేస్తున్నది.

• • •

నిన్నటివరకు ఎన్. టి. ఆర్. కు అతి సన్నిహితంగా వుంటున్నారనుకున్న వారు నేడు చెన్నారెడ్డి కార్యాలయంలో మరీ పూసుక తిరుగుతున్నారు. అధికారంలో పనిముఖులైన పరమహంస, శివరావు గోనెల అనేవారు నేడు ముఖ్యమంత్రి ఆఫీసులో కీలకస్థానం ఆక్రమించారు. పరమహంస నిన్న మొన్నటి వరకూ చంద్రబాబునాయుడి అంతరంగిక అధికారి అన్నట్లు కర్షక పరిషత్‌లో వ్యవహరించాడు. ఢిల్లీ గెస్ట్‌హౌస్‌లో ఎవరు వచ్చి పోయేదీ, ఖమ్మం... ఎన్. టి. ఆర్. కు నివేదికలలో శివరావు చాలా ప్రధాన పాత్ర వహించాడు. గోనెల మన మనిషి అని ఎన్. టి. ఆర్. అనడం చాలా మంది తెలుగుదేశం వారికి తెలుసు. వారే నేడు కాంగ్రెసు ప్రభుత్వంలో చెన్నారెడ్డి దగ్గర కీలకపాత్ర వహించడంవలన, అధికారంలో కొందరికి రాజకీయ వాదులకు ఆశ్చర్యం లేదుపిస్తుంది.

• • •

విజయవాడ సిటీబస్సులవారు తమ రూట్లు జాతీయం కాకుండా వుండే నిమిత్తం కొత్త పథకాన్ని కొనేయాలని డబ్బు వసూలుచేశారట. అది హైదరాబాద్ చేరక ముందే జాతీయంజరిగిపోయిందట డబ్బిస్తామని కబురుపంపినా, అందుకు కాంగ్రెసు వారు ససేమిరా జాతీయం చేయాల్సిందే అన్నారట. ఇది రూరి ఎం. టి. టాక్స్ బ్యాపారాల డబ్బు వసూలుచేసినవారా ఇకుతున్నారని లారీవర్గంవారి లోగుట్టు.

విద్యార్థిగా డిస్మిస్ అయిన మంత్రి

చెన్నారెడ్డి తొలిమంత్రివర్గంలో ఒక యువ మంత్రి నానా దుర్భాషలు గురయ్యాడట. మంత్రివర్గ సమావేశం జరగబోతు దగా ముఖ్యమంత్రి అయ్యున్నట్లే శ్రీ కిరణవతులో పాల్గొంటున్న చేశారట. ఇంతకూ విషయమేమిటి? అమాత్యతన నియోజకవర్గంలో ఏదో కలహకారణంగా, స్వయంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళారట ఆ విషయం తెలిసిన ముఖ్యమంత్రి ఆగ్రహపడి, అవసరమైతే సబ్‌ఇన్స్‌పెక్టరును పిలిపించి మాట్లాడవచ్చు కాని ఇలాంటి హోదా, హుందా, అంతస్తు మరచిపోయి పోలీస్‌స్టేషన్‌కు పోరాదన్నారట. ఇంతకు ఆ యువమంత్రి తంగపడి నోట మాటరాక శశిపడ చెప్పుకున్నాడట.

ఇంతకూ విషయం ఏమంటే - రేపటిలో చదువుతు దగా యీ మంత్రివర్గం తమ ప్రవర్తనకుగాను డిస్మిస్ అయిన చరిత్రగల కీర్తిశంయిదేనట అవ్వ! ఊహించండి చూద్దాం!

మొత్తంమీద చెన్నారెడ్డి ప్రభుత్వం చెప్పదగా పయనిస్తున్నదని, లోగడవలె తొందరపడడంలేదని స్పష్టం. ★

చికిత్సకు వెళ్తే నాదెండ్లలు పుడతారని చెన్నా భయం!

[illegible] చెన్నారెడ్డి [illegible] ముఖ్యమంత్రిగా [illegible]

ముఖ్యమంత్రిగా రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పరిపాలించిన డాక్టర్ [illegible] చెన్నారెడ్డి [illegible]

[illegible] చెన్నారెడ్డి [illegible]

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరోగ్యం [illegible] చెన్నారెడ్డి [illegible] ఆరోగ్యంగా కనిపించడం [illegible]

[illegible] చెన్నారెడ్డి చికిత్స [illegible] ముఖ్యమంత్రి అనారోగ్యంగా [illegible]

"సి ఆరోగ్యం [illegible]" అని [illegible]

చెన్నారెడ్డి [illegible] చికిత్స [illegible] ఆరోగ్యం ఎలావుంది అని ఎవ.

ఎవరికి ఎవరో!

ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ [illegible] శ్రీ [illegible] ముఖ్యమంత్రి చెన్నారెడ్డి [illegible] కాంగ్రెస్ [illegible] అన్నారట. "రాష్ట్రంలో [illegible] గుంటూరు జిల్లాలో [illegible] శ్రీనివాస్ [illegible] కాంగ్రెస్ [illegible] కాంగ్రెస్ [illegible]" [illegible]

[illegible] "నా ఆరోగ్యాని [illegible]" అని చెన్నారెడ్డి [illegible] అన్నారు. అ [illegible] స్పీకర్ శ్రీ పి. రామ [illegible] ముఖ్యమంత్రి ఆరోగ్యం [illegible]

[illegible] చెన్నారెడ్డి [illegible] స్పీకర్ [illegible] వ్యవహారం [illegible]!

ముఖ్యమంత్రి ఆరోగ్యంగావుండి, [illegible] పరిపాలించాలని రాష్ట్ర [illegible] ఎవరూ కోరు కోరు.

అయితే ముఖ్యమంత్రిగారే ఎన్. టి. ఆర్. [illegible] చికిత్స [illegible] నాదెండ్ల [illegible] చెన్నారెడ్డి భయపడితే చెప్పలేం!

చెన్నారెడ్డి [illegible] కాంగ్రెస్ [illegible] మంత్రివర్గ విస్తరణ జరిగిన మరునాటినుండి [illegible] వై. ఎస్. రాజశేఖరరెడ్డి నాయకత్వాన చెన్నారెడ్డి గద్దె అంతర్గత పోటీని ఎదుర్కొనక తప్పదు.

—8 వ పేజీలో

"పౌరుషం గలవాడ్ని - రాజీపడతానా?"

—వై. ఎస్. ఆర్.

నేను పౌరుషం, రోషం కల్గిన కుటుంబంలో నుంచి వచ్చినవాడ్ని; మంత్రి శివయ్యతో రాజీపడిపోతున్నానని పింట్లా [illegible] శ్రీ వై. ఎస్. ఆర్. [illegible] శివయ్య [illegible] మేము వ్రాసిన వార్తపై మంత్రి శివయ్య నుంచి మాటపలుకు లేదుకాని, వై. ఎస్. ఆర్. [illegible]

జనవరి 20 వ తేది [illegible] నల్లపరెడ్డి గోపాలరెడ్డి [illegible] శ్రీనివాసులురెడ్డి [illegible] కాంగ్రెస్ [illegible]

—8 వ పేజీలో

పినాకినీ తీరం

ఆడిటర్ దశరథ రామరెడ్డి షష్టిపూర్తి

ఒక్కొక్కరి జీవితం ఎట్లా ప్రారంభమవుతుందో, ఎట్లా [illegible] ఎవరి జీవితాన్ని ఎట్లా మలుపుతిప్పుతుందో, జీవితగమనం ఎటుసాగుతుందో, [illegible] ఎవ్వరూ చెప్పలేరు గదా! పేదవారు సంపన్నులవుతున్నారు, సంపన్నులు దరిద్రులవుతున్నారు; అక్షరజ్ఞానంలేని కుటుంబంలో పుట్టినవారు [illegible] ప్రజ్ఞావంతులవుతున్నారు; [illegible] సన్యాసి [illegible]

మహా మహాత్ములుగా, మహనీయులుగా, [illegible] [illegible] దీనికి అతీతులుకారు!

నేను [illegible] లేదు; [illegible] అవ్యక్తమైన, అనిర్వచనీయమైన, అగమ్యగోచరమైన [illegible]

సష్టిపూర్తి పెండ్లికొడుకు ఆడిటర్ దశరథరామరెడ్డి

[illegible] చూస్తున్నపుడు విస్మయంతో నోరు తెరచు [illegible] సమాధానం [illegible] పోతున్నాము. [illegible] అవివేకమవుతుంది. [illegible]

ఆడిటర్ దశరథరామరెడ్డిగా సుపరిచితులైన శ్రీ [illegible] దశరథరామరెడ్డి

—10వ పేజీలో

జమీన్‌రైతు

కాశ్మీర్ కల్లోలం

కాశ్మీర్ కల్లోల పరిస్థితుల్లో వుంది; స్థానికంగావున్న భారత వ్యతిరేక వుగ్రవాదులకు పాకిస్తాన్ నుండి ప్రత్యక్షంగా, బహిరంగంగా ప్రోత్సాహం అందడంతో, పాకిస్తాన్ ఏజంట్లు కాశ్మీర్‌లో అత్యధిక సంఖ్యలో చొరబడడంతో పరిస్థితి విషమించిపోయింది. ఒకసమయంలో కాశ్మీర్ మనదేశం జారిపోతున్నదా అనేంత ఆందోళన కలిగించింది. ఇప్పుడు కొంత ప్రశాంతించిందని, క్రమంగా మామూలు పరిస్థితులు నెలకొంటున్నాయని అంటున్నారు. కాశ్మీర్‌లో వార్తలపై ప్రభుత్వనిషేధం ఇంకా కొనసాగుతుండే వాస్తవవిషయాలు ఎంత వరకు మనకు లభ్యమవుతున్నాయోననే సంశయం కలుగకమానదు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఏజంట్ల విద్రోహచర్యలు ఈనాడు కొత్తేమీకాదు. అరాజకకృత్యాలు, కాల్పులు, కర్ఫ్యూలుకూడా కొత్త కాదు. కాని అవి హఠాత్తుగా విజృంభించడం, కాశ్మీర్ లోయలో ప్రభుత్వమనేది లేకుండాపోయిందా అనేంతటి వుద్రిక్తపరిస్థితి సంభవించడం కేంద్రంలో ప్రభుత్వంమార్పు అనంతరమే, నేషనల్‌ఫ్రంటు ప్రభుత్వంలో హోం మంత్రిగావున్న కాశ్మీర్ నాయకుడు ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె డాక్టర్ రుబియా సయీద్‌ను చెరనుండి రక్షించడానికి నిర్బంధంలో వుండిన ఐదుమంది అగ్రశ్రేణి విద్రోహ నాయకులను విడిపించిన తర్వాతనే ననేది ఈ సందర్భంలో గమనించకుండా వుండలేము. జాతీయ ఫ్రంటు ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం కావడం, నిర్బంధంలోవున్న వుగ్రవాద నాయకులు బయటకు వచ్చి విద్రోహ కార్యక్రమాలకు నాయకత్వం వహించే అవకాశం కలుగడం, గవర్నరు మార్పుకు నిరసనగా ఫరూక్ అబ్దుల్లా ప్రజాప్రభుత్వం అధికారంనుండి వైదొలగడం... ఒకదానివెంట ఒకటిగా జరిగిన సంఘటనలే కాశ్మీర్‌ను కబళించడానికి తగిన అదను అని పాకిస్తాను, కాశ్మీర్ లోయలోని దానిఏజెంట్లు భావించి తిరుగుబాటును తీవ్రతరంచేశారనుకో వలసి వస్తున్నది.

నేషనల్‌ఫ్రంటు నియమించిన కొత్త గవర్నరు జగ్మోహన్ చురుగ్గా, కఠినంగా వ్యవహరించి పరిస్థితిని కొంత అదుపులోకి తెచ్చినా, ఈ సమయంలో ఫరూక్ అబ్దుల్లా సహకారం లేకుండా గవర్నరు ఒక్కడే ఏమీచేయలేడనే అవగాహనకు కేంద్రప్రభుత్వం వచ్చినట్లుంది. అందువల్లనే కేంద్రప్రభుత్వ నాయకులు ఫరూక్‌ను ఆహ్వానించి సంప్రతింపులు జరపకతప్పలేదు. ఈ చర్చల ఫలితం ఏమిటో వెల్లడి కాలేదు. ఇది ఎట్లున్నా భారత హోంమంత్రి, భారత సాయుధ దళాల అధిపతి పాకిస్తాన్‌కు చేస్తున్న హెచ్చరికలనుబట్టి, రష్యా భారతదేశానికి మద్దతుగా కాశ్మీర్ ప్రతిపత్తినిగూర్చి చేసిన ప్రకటననుబట్టి పరిస్థితి ప్రమాదకరంగా, బ్రద్దలయ్యే అగ్నిపర్వతంలా వున్నట్లు బోధపడుతుంది. భారతదేశంపట్ల మిత్రత్వాన్ని అభినయించిన నయవంచకురాలు పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్‌భుట్టో ప్రకటననుబట్టి, నిన్నకాక మొన్న భారతదేశంవచ్చి కేంద్ర నాయకులతో చర్చలు జరిపిపోయిన పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బెదరింపులననుసరించి కాశ్మీర్‌విషయంలో పాకిస్తాన్ రెండు దేశాల మధ్య సమస్యలను పరస్పర సంప్రతింపుల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలనే సిమ్లా ఒప్పందాన్ని తుంగలో త్రొక్కి, బలప్రయోగంద్వారా కాశ్మీర్‌ను దురాక్రమించుకో చూస్తున్నదనేది స్పష్టం.

పాకిస్తాన్‌కు యుద్ధమే సరదా అయితే భారతదేశం వెనకడుగు వేసే ప్రశ్నలేదు. కాశ్మీర్ విషయంలో వివాదమేమీలేదు; అది ముమ్మాటికీ భారతదేశంలోని అంతర్భాగమే! పరిష్కారం కావలసిన వివాదమేదైనావుంటే అది అక్రమంగా ఆక్రమించుకున్న ఆజాద్ కాశ్మీర్‌ను ఇండియాలో అంతర్భాగం చేయడమే! పాకిస్తాన్ తన విపరీత బుద్ధిని మార్చుకోక, కాశ్మీర్‌లో జోక్యానికి స్వస్తి పలికితే సరేసరి; అది జరగనప్పుడు ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించి, పాకిస్తాన్‌కు మూడోసారి బుద్ధిచెప్పడం అనివార్యం. ఈ కర్తవ్య నిర్వహణలో ప్రభుత్వం వెనుక పార్టీపక్ష రహితంగా దేశప్రజలందరూ వుండగలరు; ఎంత మూల్యమైనా చెల్లించి కాశ్మీర్‌ను కాపాడుకోగలరు!

విషమసమయాల్లో నిజమైన నేస్తంగా రుజువుచేసుకున్న రష్యా ఇప్పుడూ న్యాయంవైపే స్పష్టంగా మొగ్గుచూపుతున్నది. అమెరికా, మనం ప్రత్యేకంగా అభిమానించే ముస్లిం దేశాలు కాశ్మీర్ విషయంలో భారతదేశంపట్ల అమిత్రవైఖరిని అవలంబించవని ఆశిస్తాము.

జమీన్‌రైతు

2-2-1940

16 పేజీలు అణా

వెంకటగిరి దొరతనం

ఒకనాడు 18 పుట్లు తిన్నారన్న సౌకడు మరొకనాడు హరిశ్చంద్రుడైనాడు ఒకనాడు లంచగాడు మరొకనాడు అవెక్ట్ ఆఫీసరైనాడు. ఒకనాడు దొంగ మరొకనాడు దొరైనాడు ఇదీ! జమీందారీలోని శిస్తాల వ్యవహారం.

ఒకనాడు జి. వీరరాఘవులు నాయుడుగారు తహశీలుదారుగా పనికి రాలేదు. ఈనాడు వారే దివాను పేష్కారు. రామస్వామయ్యర్ ఒకనాడు పేష్కారుగా అనర్హుడు తిరుగా తర్వాత కొంతకాలానికి అత్యర్హుడై పేష్కారు. వారయ్యే ఒకనాడు ఎస్టేట్‌కు అంతరంగిక భక్తుడు. ఈనాడు వెంకటరామారావు మాదిరే ఒక పెన్షన్ ఆఫీసరు.

"అంధేకా దర్బార్-చిత్రల్‌కారర్వాణా"

అరిమానుపాడు డిపార్టీ

ఇది వెంకటగిరి జమీందారీలోనిది. ఈమారంతా రాజరే మిరపకాయ వంకాయన్న సాకడితప్ప మరో దుర్యపదార్థం వాండ్ల నాలుక రుగలదంటే నమ్మండి. రాత్రి, పగలు ఆడవాండ్లు, మగవాండ్లు చెమటోడ్చి అష్టకష్టాలు పడి జమీందారునకు శిస్తుమూలానిచ్చి బెల్లిస్తూ తమ నాలుకలకు దాకట్టుకట్టుకొని తరతరాలుగా జీవిస్తున్నారు. సంవత్సరానికి ఒకపూట కూరబద్ద నాలుకకు తగిలినా ఇక సంసారాలు కోలుకో లేవన్నమాట

పేదు సంకల్పించుకున్నాడు జిల్లా బోర్డు ప్రెసిడెంటును తోడు కొచ్చి గుర్కాడు తనిఖీ చేస్తా సర్కారీవారిని కమ్మటా డిపార్టీ చేశారు జనవరి 27 తేదీ సాయంకాలం.

గ్రామస్తుల కోర్కెలలో రెండు ప్రధానమైనవి. ఒకటి తమకు బోర్డు స్కూలు దానం చేయమని; రెండు జయంపు నుండి పెదపరియ స్టేషను దాకా ఒక రోడ్డు వేయమని!

50 ఏళ్ల క్రితం ఈ వారం

సైకిళ్ళకు దీపాలు

సైకిళ్ళను ఎక్కకుండా రాత్రి పూట నడిపించుకుని పోవునప్పుడు దీపాలువెలిగించ వవసరంలేదని ప్రభుత్వంవారు ప్రకటించారు.

రైతుల ప్రాణాలను దోస కాయలు కాపాడుచున్నాయి

నైజాము, కరీంనగరం జిల్లాలో వున్న నాయపేట తదితర గ్రామంలో పంటలు నాశనమైనందున దోసకాయలుతిని రావకుండా బ్రతికిపున్నారట. యింతకుముందు తాటిగడ్డ, దుంపగడ్డలు తినేవారట. దోసకాయలు అయిపోయిన తర్వాత ఏమితిని జీవించాలో అని భయపడియున్నారు.

ఫోర్డు మోటారుకారు

బాగా పనిచేస్తుండే ఫోర్డు మోటారు కారు నావద్ద అమ్మకానికి సిద్ధంగా వుంది. ఖర్చుగా పనిచేస్తున్నది.

వెల రూ500 లలో

వలయువారు స్వయంగాచూచి తీర్మానించుకోవచ్చు.

వంగల్లు కోదండరామరెడ్డి, నెల్లూరు

స్వాతంత్ర్యమహోత్సవాలు నెల్లూరులో హర్తాలు

హర్తాలు జయప్రదంగానే జరిగిందని చెప్పొచ్చు. రాజాగారి కాలేజి విద్యార్థులు ఉదయం నుండి సమ్మె చేశారు. వి ముగ్గురో వున్నందున మధ్యాహ్నం నుండి వీరికూడా సెలవియ్యాల్సివచ్చింది ఇతర స్కూల్సు పిల్లకాయలుకూడా బడి వదిలేశారు. వి ఆర్ కాలేజిలోను, మునిసిపల్ ఆఫీసుమీదను జెండా ఎగురవేశారు. ఫతేఖాన్‌పేట, మూలపేటలలో ఎం హనుమంతరావు, వి రామనయ్యగార్ల అధ్యక్షతన ఉదయం సభలు జరిగాయి. మూలపేటలో గాంధిపటానికి ఉత్సవం జరిగింది. సాయంత్రం తిప్పరాజువారి సత్రంవద్ద మహపూరు పిచ్చిరెడ్డిగారధ్యక్షతన పెద్దసభ జరిగి స్వాతంత్ర్య ప్రమాణం స్వీకరించబడింది.

వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాలుగా రధ్యక్షతన విద్యార్థుల సాయంత్రం సమావేశమైనారు ఒ వెంకటసుబ్బయ్య గారు జాతీయపతాకం ఎగురవేశారు.

వి పి సింగ్ తపనను గుర్తించరేమి?

కాంగ్రెస్ పార్టీపట్ల మీ పత్రికకున్న అభిమానంతో, జాతీయసమస్యలను సైతం ఆ కోణం నుంచే విశ్లేషించి చూడడం దురదృష్టకరం. కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు అప్పచెప్పమన్నారా వి పి సింగ్ అన్న మీ వ్యాఖ్యానం (జనవరి 28) లో ఆ సమస్య కాంగ్రెస్ కాలంలో సృష్టింపబడిందేనన్న విషయాన్ని విస్మరించారు అందులో మీరు వి పి సింగ్ చేసిన తప్పులను ఎత్తి చూపడానికి ప్రయత్నించారేతప్ప, కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఆయన పడుతున్న తపన, చిత్తశుద్ధిను గుర్తింపలేదు. ఈ విధమైన వార్తలు పత్రికలలో రావడమంటే, సమస్యను మరింత జటిలం చేయడానికి ప్రయత్నించడమే అవుతుంది.

'ఈనాడు' పత్రికగురించి మీ వ్యాఖ్యలు కూడా సమంజసమైనవి కావు. ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు అది అత్యధిక ప్రజాదరణ పొందిన పత్రిక; పైగా ప్రజలలో రాజకీయచైతన్యం కలుగజేయడానికి వారు చేస్తున్న కృషి సైతం అపారమైనది

కాంగ్రెస్‌పట్ల మీకు అభిమానంవుంటే వుండవచ్చు; కాని అంతమాత్రాన ఇతర పార్టీల తప్పులనుమాత్రమే ఎత్తిచూపడం సమర్థనీయంకాదు; కాంగ్రెస్‌పార్టీదుష్కృత్యాలనుసైతం బహిర్గతపరచగలిగితేనే పాత్రికేయ ప్రమాణాలు కాపాడినట్లవుతుంది పక్షపాతంవీడి, ప్రజలకోసం పత్రికను నడపాలని మనవి.

నెల్లూరు —పి కిరణ్.

బాలాజీనగర్ బస్

బాలాజీనగర్‌కు బస్ వది పేపిఐయంలో మీవార్త వాగ్దానిని ఎద్దుబరేవుతుంగా బ్రిడ్జి దగ్గరుండే బస్‌లు తొలగించి, అపుట కాలువపై స్లాబ్‌వేస్తే ఎన్నోవేలమందికి దారి చూపించినవారవుతారు. బస్సు లు పోయుగా నడుస్తాయి బాలాజీనగర్ వాసు లందరూ సంతోషిస్తారు. మునిసిపల్ చేర్మన్ శ్రీ డి. రమేష్‌రెడ్డిగారు ఒకసారి బాలాజీనగర్‌కు విచ్చేసి, ఈప్రాంతంసమస్యలు స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషిచేయాలని మా విజ్ఞప్తి బాలాజీనగర్‌కు టౌన్‌బస్సు నడపగల్గితే ఆయనపేరు చిరకాలం గుర్తుండిపోతుంది.

నెల్లూరు —చక్కరాల శ్రీనివాసులు.

జనవాణి

గరిమెళ్ల రచనలు గ్రంథస్తం చేయాలి!

భారత స్వాతంత్ర్య సమరంలో మహోజ్వలమైన జాతీయగీతంగా పేరుపొందిన 'మాకొద్దీ తెల్లదొరతనము'' అన్న గేయాన్ని రచించి, తెలుగునేల నలుమూలలా ఈ గీతాన్ని గొంతెత్తిపాడి, ప్రజల నుత్తేజితులుగావించిన స్వాతంత్ర్య మహాయోధుడు, ఆంధ్ర జాతీయ కవి గరిమెళ్ళ సత్యనారాయణగారు మరణించి 37 సంవత్సరాలు గడిచినాయి.

స్వాతంత్ర్యసమరంలో తన సర్వస్వం ధారపోసిన త్యాగధీజనపరుల స్వర్గీయ గరిమెళ్ళ సత్యనారాయణ! స్వరాజ్య గీతాలు వ్రాసి, పాడినందుకు బ్రిటీషు ప్రభుత్వం ఆయనకు మూడున్నరసంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. స్వరాజ్యగీతాలతోపాటు అనేక ఇతర గ్రంథాలుకూడా వ్రాశారాయన. విప్లవ గీతాలు రచించారు. తమిళ, ఇంగ్లీషుగ్రంథాలు పెక్కింటిని తెలుగులోకి అనువదించారు. ఆనాటి కృష్ణాపత్రిక, భారతి, త్రిలింగ పత్రికలలో అసంఖ్యాక రచనలు చేశారు.

తమిళంలో సుబ్రహ్మణ్యభారతిని పోలిన మహాకవి గరిమెళ్ళ. అయితే దురదృష్టవశాత్తు ఆయన్ను తెలుగుజాతి సముచితంగా సత్కరించుకోలేకపోయింది. చివరిరోజులలో తిండికికూడా లేక, ఈ మహానుభావుడు భిక్షాటనకూడా చేయవలసి వచ్చింది. ఇది నిజంగా తెలుగుజాతికి అవమానకరమైనవిషయం. ఆయన తెలుగు సాహిత్యానికి చేసినసేవ ఈతరం వారికి తెలియకుండా మరుగున పడిపోయాయి. అందువల్ల ఈ ఆంధ్ర జాతీయ మహాకవి రచనలన్నీ సేకరించి సంపుటాలుగా ముద్రించి, తెలుగుజాతికి సమర్పించడం,

—కారవ 10 వ పేజీలో

ఋణాల మాఫీ-

సహాయం అర్హులైనవారికిమాత్రమే అందాలి; అందరికీకాదు!

గతవారం 'ఋణమాఫీ'ని గూర్చి జమీన్ రైతు పత్రిక ప్రచురించిన తర్వాత రైతు సంఘ కార్యదర్శి శ్రీ వై. చంద్రమోహనరెడ్డి సుదీర్ఘమైన లేఖ వ్రాశారు. ఏ సమస్యపైనైనా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చే స్వేచ్ఛ మాకెల్లప్పుడూ ఉంది. మా వ్రాతంపై తమ అభిప్రాయాన్ని వ్రాసే స్వాతంత్ర్యం పాఠకులకున్నది. అంతేకాని ఆ స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసుకోవడం, దురుద్దేశ్యాలను ఆపాదించడం, వెక్కిరింతగా వ్రాయడం సమ్మతం అనిపించుకోదు. సంపాదకీయం అంటే ఏ సమస్యపైనైనా పాఠకులకు సమగ్రమైన విషయ పరిజ్ఞానంతో పత్రిక అభిప్రాయాన్ని వెలిబుచ్చేదిగా వుంటుంది కాని, ఒక పార్టీకి, ఒక సంఘానికి, ఒక రాజకీయ ప్రయోజనాన్ని ఆశించి పనిచేసే వ్యక్తుల ధ్యేయం తీర్చేదిగా వుండదు.

ఈ సూక్ష్మం తెలియని చంద్రమోహనరెడ్డి జమీన్ రైతు నుండి 'రైతు' పదాన్ని తీసివేయమని సలహా ఇస్తారు. రైతును గూర్చి, రైతు శ్రేయస్సును గూర్చి, రైతు అభ్యున్నతిని గూర్చి చంద్రమోహనరెడ్డి జమీన్ రైతుకు పాఠాలు నేర్పడం పిల్ల గ్రుడ్డు వెక్కిరించినట్లుగా వుంటుంది. అది అతని పరిధిమించిన అధిక ప్రసంగం. చంద్రమోహనరెడ్డివంటి కమ్యూనిస్టు మిత్రులు రైతుసంఘం కార్యకర్తలుగా రైతుల తరఫున వకాల్తా పుచ్చుకుంటారు; వ్యవసాయకూలీ సంఘంలో వుండి వారి తరఫున వాదోపవాదాలు చేస్తారు; వినియోగదార్ల సంఘంలోవుండి వారి సమస్యలనుగూర్చి వాదిస్తారు. రైతుకి ధాన్యం ధరలు ఎక్కువ కావాలి, వ్యవసాయ కూలీలు పెరగాలి, బియ్యం ధర తక్కువగా వుండాలి; అందరి మెప్పు పొందాలి! ఇవన్నీ ఒకదాని కొక

జమీన్‌రైతు
రైతుల వ్యతిరేకట-
రైతుసంఘ కార్యదర్శి
ప్రేలాపన

దానికి పొంతన లేని పరస్పర విరుద్ధ విషయాలు. రాజకీయ పార్టీలకు, రాజకీయవాదులకు అటువంటివైఖరి అవసరం కావచ్చు. కాని పత్రికలు ఏ రోటివద్ద ఆ పాటపాడడం ఎట్లాకుదురుతుంది? రైతులు విముక్తులు కావాలనేది మా ప్రగాఢమైనవాంఛ. అట్లని ఆ సమస్యలో ఇమిడివున్న ఇతర అంశాలను విస్మరించగలమా? రైతుతో పాటు దేశం విషయం ఆలోచించవలసిన అవసరం లేదా?

రైతు సంఘం కార్యదర్శి మా సంపాదకీయంలోని ముందు మాటలు వదలి చివరి వాక్యం మాత్రం వుదహరించి మేము ఆ వాక్యం వ్రాసిన సందర్భం ప్రజలకు మరుగుపరచి అపోహ కల్పించడానికి ప్రయత్నించారు. "రైతులనేవారి కెవరికైనా ఏమాత్రం సహాయం జరిగినా సంతోష పడని వారుండరు" అనే వాక్యాన్ని మాత్రం వుదహరించి తర్వాత మేము ప్లేటు ఫిరాయించామని మభ్యపెట్టడానికి ప్రయత్నించారు. కాని ఆ పేరా పూర్తిగా చదివితే ఆ వాక్యం ఏ సందర్భంలో వుపయోగించింది పాఠకులకు అవగతమవుతుంది—

"ఆర్థికమంత్రి మధు దండావతె మాటల ననుసరించి అందరూ వూహిస్తున్నట్లు పదివేల రూపాయల లోపు వున్న ఋణాలన్నీ ఒక్కుమ్మడిగా రద్దయ్యే సూచనలు కనుపించడంలేదు. ఎవరి అప్పులు తీసివేయాలి? ఎటువంటివి తీసివేయాలి? ఎంతవరకు తీసివేయాలి?... ఈ విధమైన ఆలోచనలు జరుగుతున్నట్లుంది ఈ ఆలోచనల చర్చల పర్యవసానంగా ఎటువంటి నిర్ణయం బయల్పడుతుందో చెప్పలేము కాని రైతాంగానికి కొందరికైనా, కొంతవరకైనా సహాయం జరిగితీరుతుంది. రైతులనేవారికెవరికైనా ఏమాత్రం సహాయం జరిగినా సంతోషపడని వారుండరు" —ఇదీ ఆ పేరా. అంతకు

—తరువాయి 11వ పేజీలో

వెంకటగిరి పోలింగు వివరాలు

(అసెంబ్లీకి ఇటీవల జరిగిన నవంబరు శాసనసభ ఎన్నికల వెంకటగిరి నియోజకవర్గ పోలింగు వివరాలు దిగువ ఇస్తున్నాము—సం.)

	కాం.	తె. దే
1 మాదవాయపాళెం	899	216
2 దేవులపల్లి	857	196
3 వడ్డిపల్లి	288	355
4 కమ్మపల్లి	345	488
5 వెంబులూరు	284	381
6 వెంపల్లి	878	467
7 అల్తూరుపాడు	515	88
7 ఏ హరిజనవాడ	251	140
8 తీర్థంపాడు	676	68
9 అముదూరు	131	301
10 పాతవోలు	683	182
11 సిద్దవరం	258	279
12 పాళెంకోట	193	157
13 లాలాపేట	320	72
14 పాలకొండ సత్రం	485	444
15 సోమసానిగుంట	304	67
16 చెలికంపాడు	355	298
17 కుర్తాగుంట	140	143
18 మనులాలాపేట	318	180
19 ,,	282	208
20 అమ్మవారిపేట	470	317
21 ,,	482	366
22 వెంకటగిరి	486	312
23 ,,	485	284
24 ,,	479	267
25 ,,	468	289
26 ,,	397	203
27 ,,	317	229
28 ,,	480	305
29 ,,	425	381
30 ,,	461	228
31 ,,	396	272
32 ,,	363	248
33 ,,	348	328
34 ,,	372	282
35 ,,	268	272
36 కాంపాళెం	336	117
37 ,,	378	152
38 వెంకటగిరి	390	280
39 చింతగుంట	296	225
40 గడ్లసముద్రం	179	141
41 మిట్టపాళెం	342	276
42 నాగవోలు	306	158
43 రాపంపల్లి	365	198
44 వలిగోడు	444	37
44 ఏ తిమ్మాయపాళెం	335	268
45 మోపూరు	690	16
46 ,,	669	8
47 లింగసముద్రం	282	488
48 నాయుడుపాళెం	376	217
49 దక్కిలి	707	198
50 మార్లగుంట	268	305
51 ఎలికల్లు	883	46
52 వీరకుమారయార సముద్రం	124	110
53 సంగనపల్లి	324	378
54 పాతనాంపాడు	348	371
55 కోనేశ్వరబల్లపల్లి	408	74
56 దందవోలు	316	98
57 ఏ వుప్పరపల్లి	299	369
58 శ్రీపురం	366	248
59 మాటుమడుగు	326	318
60 కంపాడు	308	92
61 బంగారుపేట	510	241
62 ,,	492	254
63 ,,	272	288
64 ,,	545	365
65 పెరియవరం	363	383
66 ,,	299	281
67 వల్లివేడు	336	200
68 ,,	388	172
69 యల్లకారు	369	411
70 గుత్తికొండవారిపల్లి	378	198
71 కె. వుప్పరపల్లి	375	176
72 యాతలూరు	285	287
73 వంజాం	320	109
74 పెట్లూరు	628	181
75 ,,	417	189
76 శిద్దాగుంట	254	213
77 మద్దంపల్లి	204	142
78 అమ్మపాళెం	468	188
79 కంచనాలపాడు	437	276
80 అక్కసముద్రం	167	168
81 వెంగమాంబాపురం	350	217
82 యాతవరం	366	214
83 కాలాయపల్లి	386	311
84 కరగుంట	359	295
85 దగ్గవోలు	348	205
86 ,,	324	186
87 వేములచేడు	304	143
88 లింగసముద్రం	400	266
89 తిప్పిరెడ్డిపల్లి	198	232
90 బోగిపల్లి	207	79
91 వుటుకూరు	323	236
92 ,,	314	289
93 తురిమెర్ల	451	302
94 ,,	406	317
95 వననారెడ్డిపల్లి	249	164
96 గిద్దలూరు	406	372
97 ,,	465	359
98 మొలకలపూండ్ల	358	126
99 రామసాగరం	289	427
100 ,,	260	444
101 సైదాపురం	310	291
102 ,,	347	272
103 ,,	444	212
104 అనంతమడుగు	494	350
105 పొలూరు	370	438
106 నిండలి	276	449
107 అలిమిలి	429	387
108 అంబలపూడి	325	188
109 మన్నూరు	605	164
110 వల్లిపాడు	254	38
111 గొట్టివేడు	587	208
112 సుబ్రమణ్యం	193	176
113 కయ్యూరు	307	383
114 నిడిగల్లు	486	529
115 గాజులపల్లి	345	299
116 వుల్లపల్లి	278	166
117 కాలంగుంట	330	173
118 పిగిలాం	505	261
119 జయంపు	566	324
120 ,,	518	398
121 చిట్టావారిపాళెం	384	384
122 ఇసుగుంట	340	336
123 కామకూరు	341	187
124 చింతనూరు	324	309
125 సంగవరం	294	355
126 కోటంబేడు	413	242
127 భైరవరం	314	336
128 పెరిమిడి	384	360

—తరువాయి 10వ పేజీలో

తెలుగు గంగ మునకలో ఖజానానే మింగేస్తున్నారు!

తెలుగుగంగ ప్రాజెక్ట్ క్రిందమునిగిపోయే భూములకు నష్టపరిహారం చెల్లించే కార్యక్రమం పెద్ద కుంభకోణంగా తయారైనట్లు తెలుస్తున్నది. ఆ ప్రాజెక్ట్ కు నీళ్ళు వచ్చి, భూములేవైనా మునుగుతాయో లేదో తెలియదుగాని. ఈలోగా ప్రభుత్వ ఖజానా మాత్రం అవినీతిపరులతో పెనుముంపుకు గురయ్యేట్లుంది!

తెలుగుగంగ ప్రాజెక్ట్ పూర్తిగానిర్మాణమైతే రాపూరు, పొదలకూరు, వెంకటగిరి అనేక ప్రాంతాలలో వేలాది ఎకరాలు మునిగిపోతాయి. గ్రామాలుసైతం జలసమాధవుతాయి. ముంపుకు గురయ్యే భూములను గుర్తించి, వాటికి విలువకట్టి, నష్టపరిహారం చెల్లించేందుకు ప్రత్యేక డెప్యూటీ కలెక్టర్లను ఏర్పాటు చేశారు. స్పెషల్ కలెక్టర్ ను కూడా నియమించారు. దశాబ్దకు పైనుంచి ఈ కార్యక్రమం కొనసాగుతుంది. కండలేరు, బ్రహ్మంగారిమఠం వంటి రిజర్వాయర్ల నిర్మాణానికి, కాలువలకు అవసరమైన భూమిని సంవత్సరాల క్రితమే సేకరించారు. కొన్ని గ్రామాలను కూడా ఖాళీచేయించారు. పరిహారం చెల్లింపు జరిగిపోయింది. అప్పట్లో, పలుకుబడి కల్గిన వ్యక్తులు పదిరూపాయలు అదనపు విలువను వేయించుకొని లబ్ధిపొందడం తప్ప, ఆందోళన చెందవలసినంత అవినీతి ఆస్కారంఏర్పడలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తొలిదినాలు కాబట్టి, అధికారులూ భయభక్తులతో పనిచేశారు.

> ★ దానిమ్మచెట్ల పేరుతో ఎకరానికి 3 లక్షలు నష్టపరిహారం
> ★ రేగుచెట్లు వేస్తే రెండులక్షలట
> ★ పొలాల కొనుగోళ్లు వేలంవెర్రిగా జరుగుతున్నాయి
> ★ కోట్లరూపాయలు కొల్లబోతున్నాయి!

జరిగిన కొద్దిపాటి అవినీతికికూడా కొందరు అధికార్లు శిక్ష అనుభవించవలసివచ్చింది.

అయితే దాదాపు సంవత్సరకాలంనుంచి తెలుగుగంగ భూసేకరణ బోఫోర్స్ కుంభకోణంకంటే పెద్ద గోల్మాల్ గా తయారైనది అనుకోవాల్సివుంది. సాధారణంగా లూప్ లైన్ లో పెట్టాలనుకున్న అధికార్లను సిబ్బందిని తెలుగుగంగ కలెక్టర్ కార్యాలయంలో నియమించేవారు. అంతే బూరెల బుట్టలో పడ్డారంటారే, అట్లావుంది ఆ అధికారుల అదృష్టం ఇప్పుడు.

కండలేరు రిజర్వాయర్ లో నీళ్ళు నిల్వ చేయడానికి అవసరమైన భూమిని సేకరిస్తున్నారు, ప్రస్తుతం. తొందరలేదు కాబట్టి. తాపీగా పనిచేస్తున్నారు. ఈ రిజర్వాయర్ క్రిందకు వచ్చే భూములను అధికారులు ముందుగా గుర్తించి, సంబంధితులకు తెలియజేస్తున్నారట. అప్పటికప్పుడే రైతులు హడావుడిగా వాటిలో మైసూర్, దానిమ్మ, రేగు, చింతవంటి చెట్లను నాటుతున్నారు కొంతకాలం గడచిన తర్వాత,

—కొరవ 7వ పేజీలో

మనుబోలు టోల్ గేటు వేలంలో కుంభకోణం- పన్నెండు లక్షల స్వాహా?

మనుబోలు బైపాస్ రోడ్డుపై వున్న టోల్ గేట్ వేలంపాటలో అధికార్లు, కాంట్రాక్టరు కలిసి పన్నెండు లక్షల రూపాయలు గుటకాయస్వాహా చేశారట. గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయిన ఈ దోపిడీ వ్యవహారంలో అధికారుల కుమ్మక్కుతోపాటు, మంత్రివర్యుల దగ్గరి చూపులూ ప్రసరించాయని వదంతి.

మనుబోలు టోల్ గేట్ లో లారీలాది వాహనాలనుంచి సెస్సు వసూలుచేసేందుకు చాలా సంవత్సరాలనుంచి వేలంపాట నిర్వహిస్తున్నారు. 88-89 లో సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఈ వేలంపాట 21 లక్షలకు పెరిగింది. అయితే ఆ మరుసటిసంవత్సరం కాంట్రాక్టర్లు సిండికేట్ గా ఏర్పడి పాటను 11 లక్షలకే తెంచేశారు. అయితే అప్పటి రోడ్లమంత్రి శ్రీ జనం రామనారాయణరెడ్డి, ఫైలును తనదగ్గరకు తెప్పించుకొని, పాటను రద్దుచేసి మళ్ళీ వేలం నిర్వహింపజేశారు. రెండో సారి జరిగిన పాటలో, ప్రభుత్వానికి 22 లక్షలు లభించింది.

1990-91 సంవత్సరానికి మొన్న డిసెంబర్ లో వేలం పెట్టారు. ఎందువల్లనో అది రద్దయిపోయింది; తిరిగి జనవరి 30 తేది పాట నిర్వహించారు. పాటకుముందు వేలంలో పాల్గొనే కాంట్రాక్టర్లకు కొత్తరకం షరతులు పెట్టి, విధించారట. రాష్ట్రంలో ఏ టోల్ గేట్ లోనూలేని షరతులట అవి. వాటిలో, కాంట్రాక్టరు 6 లక్షల రొక్కంగానీ విలువకల్గిన 'సాల్వెన్సీ' ఆస్తిపత్రాలు తాకట్టు పెట్టాలనేది ఒకటట. ఆ షరతులు తీర్చలేని కాంట్రాక్టర్లందరూ, వచ్చికూడా, పాట పాడలేక తిరిగి వెళ్లిపోయారట. అందరు కాంట్రాక్టర్లూ వెళ్ళిపోయారని తెలియగానే, గత ఏడాది టోల్

> అధికారుల అండతో కాంట్రాక్టర్ దోపిడీ!

గేట్ ను నిర్వహించిన కాంట్రాక్టర్ ను మాత్రం వెనక్కు పిలిపించి, షరతులన్నింటినీ రద్దుచేసి, సాల్వెన్సీకూడా లేకుండా 11 లక్షలకు టోల్ గేట్ ను అతడికే ఇచ్చి పంపేశారట.

గూడూరు నేషనల్ హైవేస్ డి ఇ ఇ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఒకరు రోడ్లమంత్రికి అంతరంగికుడైన కోట మండలం నాయకుడికి స్వయానా అల్లుడట. సైదాపురంపంతెన నిర్మాణంలో అవినీతికి పాల్పడినారనే నేరారోపణమీద సస్పెండై, హైకోర్టు స్టేతో పదవిలో కొనసాగుతున్న అధికారి ఇతడట.

—కొరవ 10వ పేజీలో

యంత్రంతో వేసే రోడ్లూ అంతంత మాత్రమేనా?

నెల్లూరు జిల్లాలో పల్లెటూరిరోడ్లను సైతం అత్యాధునాతన యంత్రాలతో పునర్నిర్మిస్తున్నారు. మ్యాజిక్ మెషీన్లాగా పనిచేస్తుందాయంత్రం. కంకర, తారు అదే కలుపుకుని, ఎంతమందం కావాలంటే అంతలో పరుస్తుంది. హెచ్చుతగ్గులు లేకుండా సమంగా కంకర పరచడంతో పాటు-తారుకూడా అచ్చితమైనపాళ్ళతో కలపడంవల్ల రోడ్డుకు మన్నిక పెరుగుతుంది. విదేశాలలో దశాబ్దాల క్రితమే ప్రవేశపెట్టిన ఈ ఆధునిక యంత్రం,

జిల్లావార్తలు

మనరోడ్లపైకికూడా రావడం సంతోషించవలసిన విషయమే. ఈ యంత్రంవల్లకల్గే మరొక సౌకర్యం - రోజుకు కిలోమీటరు రోడ్డు పనిపూర్తికావడం. కంకరగుట్టలు రోడ్లలోతోలి, నెలలతరబడి రోడ్లపోయే వాహనాలకు నరకం చూపించి, యాతన పెట్టవు ఈ యంత్రాలు.

అయితే యంత్రం ఎంత ఆధునికమైనదైనా - కాంట్రాక్టర్లు మాత్రం ఆ పాత అలవాటులోని పోలికలేకుండాఅంతమంచి మెషిన్ తోనూ, ఎంత అధ్వాన్నంగా రోడ్డు వేయవచ్చో ప్రదర్శించి చూపుతున్నారు.

జనమడుగు రోడ్లో - ముత్తివర్తి నుంచి, మలిదేవి బ్రిడ్జివరకు కొత్తగా రోడ్డువేసి వున్నారు. రోడ్డు వేసి వారంకూడా అయిందోలేదో తెలియదు గాని - కంకర తెల్లదనంతో తప్ప అక్కడ కొత్తగా రోడ్డు వేసినట్లు తెలుసుకోవడం మనతరంకాదు. పొరగుంటలు, ఎత్తుపల్లాలు యథాప్రకారం సాక్షాత్కరిస్తున్నాయి. పక్కాగా, స్కేలు పెట్టి గీతగీసినట్లు వుండాల్సిన మార్జిన్, వంకరటింకరగావుంది. గమలంపై మంచంతో వేసినట్లున్నారు కంకరను. తత్ఫలితంగా, అప్పుడే పెచ్చులు లేచిపోతు

—కొరవ 7వ పేజీలో

నెల్లూరు జిల్లా విశ్లేషకుడు

జనార్ధనరెడ్డి

వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి 6 తేది నెల్లూరు వస్తున్నారు. ఆరోజు రైతు సదస్సు 7 తేది దక్కిలి మండలం, 8 తేది వాకాడు నియోజకవర్గం, 9 తేది ఉదయగిరి నియోజకవర్గం, 10 తేది సైదాపురం మండలంలో పర్యటిస్తారు.

రైతు సదస్సు

వ్యవసాయ రంగం విస్తృతమైన దే అయినా, దానికి సంబంధించిన వ్యవసాయ శాఖ మాత్రం ప్రజల దృష్టిలో అప్రధాన మైనది. పదవీ బాధ్యతలు చేపట్టిన నెల్లాలని ఆ శాఖ అప్పగించినా శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి దాన్ని రైతన్నల వంతం చేస్తున్నారు, రైతుల మధ్యకు తీసుక వస్తున్నారు, ఆ శాఖ పాత్రను పెంచుతున్నారు, తద్వారా ఎక్కడున్నా వ్యవసాయ మంత్రి గుర్తింపు పొందుతున్నారు.

ప్రతి జిల్లాలో రైతుసదస్సులు నిర్వహించి, అందులో వ్యవసాయశాఖాధి కారులను— రైతులను ముఖాముఖినిలిపి, వారి సమస్యలన్నిటినీ పరిష్కరింపజేసి, ఆ శాఖ ప్రయోజనాన్ని పెంపొందింపజేయుటకు పూనుకుంటున్నారు. మొదటిసదస్సు 6తేది నెల్లూరులోనే ప్రారంభమవుతుంది. రోజంతా చర్చలు వుంటాయి. వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కోటిరెడ్డి నరేనను కోండి; కలెక్టరు శ్రీ రాజా ఈ సదస్సు విజయానికి ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారు.

జిల్లా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలతో నోడుగలిగిన ప్రతిరైతూ ఈ సదస్సులో పాల్గొనాలి.

విజిలెన్స్ విచారణ

ట్రాక్టర్ల వాడకంలో జరిగిన గోల్మాల్ పై విచారణకు విజిలెన్సు శాఖసమాయత్తమైంది. 31 తేది ఉదయం ఆ శాఖ అధికారులు సంబంధిత ఫైళ్ళ స్వాధీనంచేసుకున్నారు.

ఎన్. జి. కీ ప్రమోషన్

నెల్లూరు పిడబ్ల్యుడి సూపరింటెండింగ్ ఇంజనీరు, జిల్లాలో అదుత్తైన నిజాయితీ పరుడు శ్రీ శంకరరావు సి. ఇ. గా ప్రమోషనైనారు. ఆయనకు మా అభినందనలు.

లక్షతులసీపూజ

వేదగిరి నరసింహస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 6 తేది లక్షతులసీపూజ జరుగు తుంది. కలివెంపాళెంకు చెందిన శ్రీ మాము దూరు ఈశ్వరమ్మ ఈ పూజ నిర్వహిస్తు న్నారు భక్తులందరూ రావాలని పిలుస్తు న్నారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వి. కృష్ణరాజేంద్రరావు.

రివాల్వర్ చోరీ

సుబేదారుపేటలోని క్రైం పోలీసు స్టేషన ఆయుధాల గదినుంచి ఒక రివాల్వర్, తూటాలు తస్కరించారు. 29 తేది అర్ధరాత్రి, వెంటిలేటర్ పగులగొట్టి, ఆయుధాల గది తలుపు విరగ్గొట్టి లోపలకు వచ్చి, బీరువాపెట్టె తాళంతీసి రివాల్వర్ ఎత్తుకపోయారట. నెల్లూరిగాని పోలీసులకు ఈ చోరీ సంగతి తెలియలేదు. ఆ రాత్రి విధి నిర్వహణలోవున్న కానిస్టేబుళ్లద్దర్ని సస్పెండ్ చేశారు

గూడూరు నేత్రశిబిరం

మైపాడు సాగరగర్భంలో చిరశాంతిని పొందిన చిన్నారి బాలుడు, పోట్లపూడి శ్రీ చిల్లకూరు సుధీర్ రెడ్డి కుమారుడు శ్యామ సుందరరెడ్డి స్మారక చిహ్నంగా గూడూరు రోటరీక్లబ్బు ఫిబ్రవరి 6 నుండి 12 తేది వరకు ఉచిత నేత్ర శిబిరం నిర్వహించ బోతున్నది. డాక్టర్లు బి. కృష్ణారెడ్డి, పి.సి. సైదారావు, ఎం. సి. నరసింహంగారలు రోగులను పరీక్షించి, అవసరమైనవారికి 7 తేది గూడూరు ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహిస్తారు.

రవ్వలు, దొంగలుదొరికారు

1988 మార్చి 2 తేది శ్రీ తిక్కవరపు దయాకరరెడ్డి ఇంటిలో చోరగ్రస్తం అయిన రవ్వల నగలతోటి దొంగలు దొరికారు.

శ్రీ దయాకరరెడ్డి ఇట్లోనే చిన్నతనం నుండి పనిపిల్లగా వుండిన కాంత వాటిని తస్కరించి తనతల్లి మాణిక్యమ్మకు అందించింది. రెండేళ్ళ తర్వాత సొత్తుతోటి పట్టుకోగలిగిన బి ఐ డి పోలీసు మిక్కిలి అభినందనీయమైంది.

నారాయణమ్మ ఆక్రమణ

గెస్టుహౌస్ సర్వీసు భవనం దురాక్రమణ, జూబిలీ ఆస్పత్రి ప్రహరీ పడగొట్టడం అనే రెండు నేరాలపై గతవారం జమీన్ రైతు వార్త ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు మరొకసారి.

నెల్లూరు బజారు

మొలగొలుకు (9672) పాతవి 1900.00
„ క్రొత్తవి 1600.00

తెలుగు గంగ

(5 వ పేజీ తరువాత)

అదే అధికారులు తిరిగి ఆ పొలాలదగ్గరకు వెళ్ళి, పచ్చ తోటలుగా నమోదు చేస్తున్నారు దానితో తొండలు గుడ్లుపెట్టే భూములు - బాగాయతు గ్రక్ష్ల క్రింద పరిగణనకు వస్తున్నాయి.

మునకకుగురయ్యే గ్రామాలతో ఏసంబంధమూ లేని వ్యాపారులు అక్కడికి వెళ్ళి పొలాలుకొనుగోలుచేసి, చెట్లునాటి, కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారు. ఏడాది క్రితం, ఎకరం పదివేలలోపల కొన్నారట. అందులో, రాజస్థాననుండి తెప్పించిన సీమ దానిమ్మ చెట్లు ఎకరాకు 850 మొక్కల లెక్కన నాటారట. ఆరు నెలలు, వాటర్ ట్యాంకులతో నీళ్ళు తెప్పించి పోసి వాటిని బ్రతికించారట. చివరలో, చెట్టుకు ఏడాదికి 90 రూపాయల లెక్కన ఇరవై సంవత్సరాల ఆదాయం వస్తుందని లెక్కగట్టి ఆ పరిహారం చెల్లించారట ఆ మొత్తమెంతో తెలుసా? ఎకరాకు అక్షరములా అరలక్షరా 80 వేల రూపాయలు మాత్రం!

ఈ దోపిడీవార్తతో జిల్లాలోని అన్ని రకాల వ్యాపారస్తులకు పళ్ళు పులిసినట్లు న్నాయి పోటీలుపడి, వేలంవెర్రిగా ఎగబడి రాపూరు ప్రాంతంలో పొలాలు కొనుగోలు చేస్తున్నారు ఎకరానికి 8 లక్షలా 50 వేల ఆదాయం నికరమనితేలిపోవడంతో ఏదోపేధి కొల్లలోయినట్లుగా కార్లేసుకుని మరీపోయి పొలాలు కొంటున్నారు పెట్టుబడి పెట్టి తోటలు పెంచే స్తోమతలేనిరైతులు ఎకరం 80 వేల లెక్కన అమ్ముతున్నారట. అరునెలలక్రితం మొక్కకు రు 4.50 లుగా వుండిన రాజస్థాన దానిమ్మ మొలక ఇప్పుడు రు 9.50 లు పలుకుతున్నది. దానికి నీళ్ళుపోయడానికి వాటర్ ట్యాంకరుకు ట్రిప్పుకు 150 రూపాయలట

ఈ నష్టపరిహారం తతంగం మరీఅన్యాయం కావడంతో అధికారులు చెట్టుకు ఏడాదికి చెల్లించే పరిహారాన్ని 90 నుండి 28 రూపాయలకు తగ్గించారట. అలెక్కనైతే ఎకరానికి లక్షా 61 వేలు గిడుతుంది. అందువల్ల రైతులు కోర్టుకుపోవడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు.

పేర్లెందుకుగాని తెలుగుదేశం పార్టీలో జిల్లాస్థాయి పదవులలో వున్నవారు, కాంగ్రెస్ శాసనసభ్యులు, గెజిటెడ్ ర్యాంకు అధికారులు, పేరున్న కాంట్రాక్టర్లు ఎందరో ఇప్పుడు తెలుగుగంగ ప్రాజెక్టు రైతులైపోయారు.

ఏమిటీ పట్టపగలు నిట్టనిలువుదోపిడీ: ప్రాజెక్టు ముంపుకు గురయ్యే ప్రాంతాల సర్వేలో కరువమ్మ అడవులుగా, బీడు భూములుగా గుర్తించినవాటిని తోటలుగా మార్చి కోట్లకుకోట్లు కొల్లగొట్టడానికి అధికారులకెంత ధైర్యం! ప్రాజెక్టు ఏరియాలో కొత్తగా అమ్మకాలు, కొనుగోళ్ళు ఎందుకు అనుమతిస్తున్నారు?

పరిస్థితుల్లో ఉన్నతాధికారులెవరైనా జోక్యం చేసుకొని, ఈ దోపిడీని తక్షణం ఆపడం అత్యవసరం. ★

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాత)

న్నాయి. వరదను దానకురిస్తే రోడ్డుగతి అధోగతి కావడం ఖాయం.

ఇంతమాత్రానికి అంతంత ఆధునిక యంత్రాలు ఎందుకో అర్థంకాదు. ఆ మెషిన తయారీదారుడ్ని తీసుకొచ్చి, రోడ్డును చూపిస్తే-తమ మెషినతో ఈ విధంగాకూడా రోడ్డు వేయవచ్చా అని అబ్బురపడి, కాంట్రాక్టరును సన్మానించడం ఖాయం అయ్యాక రహదారులశాఖ ఇంజనీరింగ్ నిపుణులవారూ-మనరోడ్లపై ప్రయోగించి ఈ మెషిన్లవరువు తీయడం మీకు తగదు. పర్యాటకులు మామూళ్ళు సజావుగా దొరికే ఉప్పరిపట్టుమేరవర్ధతే మనకు శ్రేష్ఠమైనమార్గం! ★

జి. కె. రెడ్డి మృతి

గునుపాటి సోదరులలో పెద్దవారు, రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు శ్రీ జి. కె. రెడ్డి (గునుపాటి వేణుగోపాలకృష్ణారెడ్డి) 30తేది మధ్యాహ్నం 4 గంటలకు హఠాత్తుగా హృదయస్పందనం ఆగిపోయి హైదరాబాదులోని తన స్వగృహంలో కన్నుమూశారు. ఆయన వయస్సు 66 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

ఆరోజు భోజనానంతరం విశ్రాంతి తీసుకొని తేరుకొని టి వి చూస్తుండగా అట. ఆయన సతీమణి ప్రక్కకుపోయి వచ్చేలోగా కూర్చున్నవారు కూర్చున్నపాటుగా వుండిపోయారట; పుణ్యాత్ముడు!

జి. కె. రెడ్డిగారు మెకానికల్ ఇంజనీరు, ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో ఫ్యాక్టరీ ఇన్స్పెక్టరుగా వుద్యోగంలో చేరారు. ఆ హోదాలో ఒకసారి జమీన్ రైతు ప్రెస్ ఇన్స్పెక్షనకుకూడా వచ్చారు. తర్వాత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఇరిగేషన శాఖలోచేరి. చీఫ్ ఇంజనీరై 1979 లో శాఖలో రిటైరయ్యారు!

శ్రీ జి. కె. రెడ్డి అరమరలులేనిమనిషి. వ్యక్తిగా, అధికారిగా తన మంచితనంతో అందరి ప్రేమాభిమానాలు పొందినవ్యక్తి. కుటుంబంలో పండుతున్న ఆ పొలంతప్ప, మరేంధమైన ఆర్జనకు పూనుకోలేదు. అందువల్లనే గునుపాటిసోదరులలో అతను పేదవాడు అని ఛలోక్తిగా అంటుంటారు.

కళాబంధు శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి ఆయన అల్లుడు. ఆయనకు సొంత కొడుకు ఒకరైతే, ఆయన్ను పితృసమానుడుగా చూసే మరోకుమారుడు పారిశ్రామికవేత్త శ్రీ నెల్లూరు రాధాకృష్ణారెడ్డి.

జి. కె. రెడ్డి కుటుంబానికి, ఆయన సోదరులకు మా ప్రగాఢ సంతాపం.

అశ్రుతర్పణం

శ్రీ కొల్లి రాధాకృష్ణారెడ్డిగారు

రిటైర్డు తహశీల్ దారు, నెల్లూరు

1990 జనవరి 29 వ తేదిన ఉదయం 7-15 గంటలకు స్వర్గస్తులైనారు. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము. ఉత్తరక్రియలు 10-2-90 తేది శనివారం నెల్లూరు కాపువీధిలోని మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

కొల్లి శేషమ్మ-భార్య

కుమారులు / కోడళ్ళు	కుమార్తెలు	అల్లుళ్ళు
కొల్లి శ్యామసుందరరెడ్డి-నళిని	సుభాషిణి	ఎన్. రవీంద్రరెడ్డి
కొల్లి గోపీనాథరెడ్డి-హేమలత Botswana-Southern Afrca	కృష్ణకుమారి	వి. సుబ్బారెడ్డి
కొల్లి మురళీధరరెడ్డి-ప్రసూన Advocate, Highcourt	ఉషారాణి	జి. వి. కృష్ణారెడ్డి Advocate, Nellore.

మరియు మనుమలు, మనుమరాండ్రు.

జననం : 24-6-1914 మరణం : 29-1-1990

నెల్లూరు జిల్లా రైతు సదస్సు

వ్యవసాయ ప్రదర్శనం

6-2-90 తేది మంగళవారం ఉ. 9 గంటల నుండి

శ్రీ కస్తూరిబా కళాక్షేత్రంలో జరుగును.

వ్యవసాయ శాఖామాత్యులు

శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డిగారు

ప్రారంభించెదరు.



వ్యవసాయశాఖా మాత్యులు
గౌ॥ నేదురుమల్లి జనార్ధనరెడ్డి

ఈ సదస్సులో



ముఖ్యమంత్రి
గౌ॥ డా॥ మర్రిచెన్నారెడ్డి

జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛేర్మెను, జిల్లా సహకార చక్కెర ఫ్యాక్టరీ ఛేర్మెను, జిల్లా పాల ఉత్పత్తి కేంద్ర ఛేర్మెను, జిల్లా కో - ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ అధ్యక్షుడు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, రైతుసంఘ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, వ్యవసాయశాఖ మరియు తత్సంబంధిత అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు పాల్గొని రైతు సమస్యలపై కూలంకషంగా చర్చించెదరు.

రైతుసోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదంచేయ ప్రార్థన.

కార్యక్రమం

9-00 9-30 వ్యవసాయ ప్రదర్శన ప్రారంభోత్సవం జనార్ధనరెడ్డిగారిచే

9-30 9-45 స్వాగతోపన్యాసము శ్రీ జి. కోటిరెడ్డి సంయుక్త వ్యవసాయసంచాలకులు నెల్లూరు.

9-45 10-15 వ్యవసాయ సదస్సు ప్రారంభోత్సవ ఉపన్యాసం గౌ॥ శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖామాత్యులు.

10-15 12-30 రైతుసమస్యలపై రైతుప్రతినిధుల ప్రసంగములు.

12-30 1-00 ఉప సంఘముల ఏర్పాటు

1-00 2-00 భోజన విరామము

2-00 4-30 వివిధ సమస్యలపై ఉపసంఘముల సమీక్ష.

చర్చనీయాంశములు

1. వివిధ పైరులసాగు మెళకువలు మరియు ఆధునాతన పరిజ్ఞానము.
2. వ్యవసాయ పనరుల సరఫరా.
3. వ్యవసాయ పంటలధరలు, మార్కెటింగు, ఋణసదుపాయములు, పంటల భీమా.
4. ఇతర వ్యవసాయ సంబంధితములు
   అ) పాల ఉత్పత్తి, ఆ) కోళ్ళు, చేపలు పందుల పెంపకము, ఇ) వాతావరణ వైపరీత్యములలో ప్రత్యామ్నాయ పథకము మొ॥.
5. పట్టు పరిశ్రమ మరియు ఉద్యానవనములు.

4-30 5-00 తేనీటి విరామము.

5-00 6-00 ఉప సంఘముల నివేదికల సమర్పణ.

6-00 6-45 ఉప సంఘముల నివేదికలపై సమీక్ష గౌ॥ నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయశాఖామాత్యులు.

6-45 7-00 వందన సమర్పణ
శ్రీ జి. కోటిరెడ్డి
సంయుక్త వ్యవసాయ సంచాలకులు, నెల్లూరు.

వ్యవసాయశాఖ

కర్నూలు ప్రిన్సిపల్ జడ్జి కోర్టులో

E. P. No. 704 of 1988

O. S. No. 59 of 1986

జి. పిచ్చయ్య ...డి హో (అర్జీదారు)

వెరసి

1) కె. స్వామిరెడ్డి
2) కె. మహేశ్వరరెడ్డి
...జడ్జిమెంట్ డెటార్స్ (ప్రతివాదులు)

వేలం ప్రకటన

ప్రతివాదుల బాకీకు ప్రతివాదుల హక్కు ఆధీనంలో వుండే కో డు మూ డు రా బా కా, ముదుమలగుర్తి గ్రామంలోని దిగువ స్థిరాస్తి సైకోర్టులో 5.8.90 తేది పగలు 10.30 గం॥ నుండి సా॥ 5 గం॥ మధ్య కాలములో బహిరంగముగ వేలము వెయ్యబడును. పాటదారులు పై కోర్టు కు హాజరై సవాలులో పాల్గొనవచ్చును.

సర్వే నం. 90 (పా డు బ ం ఫుంజ) వి స్తీర్ణ ము య 9.20 ట్లు పూర్తి. లేక 3.728 హె॥ విస్తీర్ణము య 18.08 ట్లు సైకి, శిస్తు రూ. 37.95 లు.

రేవు పేరు: ఓబయ్య రేవు

చెక్కుబంది - తూ॥ కు డు వ తీరు దాపున్న రేవు, పశ్చిమం అంపయ్యరేవు ఉ॥ కొత్తింటి లక్ష్మిరెడ్డి భూమి.

విరా : 27.10.1978 తేదీన గం భూమి దాయకం జారీ అప్పులు రూ. 5000/-లు అపైకి వడ్డీకి లోబడి వేలం వేయబడును.

దాని విలువ రూ. 5000/-

వేలం వాయిదా తేది 5.8.90

-వి. జంగంరెడ్డి
వారి వకీలు, కర్నూలు.

సవరణ

జనే సంచిక 11 వ పేజీలో మెమిడి గ్రామములోని ఆ స్థ ం లో నాళ్లబండు వల్లంరెడ్డి రమణారెడ్డిగారి రెండవ కుమార్తె సౌజన్యమ్మకు గల హక్కును తెలుపుచూ ఇచ్చి న ప్రకటనలో పొరపాటున ఒక బ్లాకు సర్వే నంబరు వ ద లి వేయబడింది. పట్టా నం. 278, సర్వే నం. 298లో ... 7.73 ట్లలో య 3.55 ట్లకు హద్దులు తూ॥ తిరుమూడు జాల్సప్రెడ్డి భూమి ...పడమర, ఉ॥ షేక్ మస్తానసాహెబ్ పొలం, ప॥ వేమారెడ్డి సుందర రామిరెడ్డి, ఉ॥ వ ట్లిక రోడ్డు పై అయినా... చెప్పి చదువుకోమని మనవి.

-పి. ప్రభాకరశాస్త్రి
అడ్వకేట్-గూడూరు

శివారెడ్డి పద్యాలు

శాస్త్రి జన్మదినము

వేదము వెంకటరాయా!
ఆదర్శము నీవువిక్కి అ బాహ్యవిదితే
మాధుర్యము నీ రచనల
మా రచిపాటాలు, వేయిమాటలికేలా!

ఆదరమింత పిలచేఃవ్ల క్రీందట పేను
నిన్ను జాచ, నీరు నేర్పుకూర్పు
అలకించ, యొక్కరైంది ఏరోక్కైంది
జ్ఞాపకంబ ఎన్నో వ్యాపరాలు!

కవనాలు వచ్చిరానోళ్ల పిపూరి
కేదిరా యంత కెదుగనోర్ల
శాస్త్రిగార్ని సూర్చి బాల వర్ణాటించ
వాణిపురములకిక వాకిటగను!

వార్షి పూట సభలు రావాల్సి వచ్చేప
ఎక్కడాను యూరికెక్కడుంది
జాడ యేర్పెయిలు కదపెట్టొవుటుంద
అగ్గి వో అగ స్త్య! ఆలోచించు!

అమరజీని శాస్త్రి అచంద్రతారార్క
మూదగట్టు తెలుగుమందలాలో
పెరుగు శాస్త్రిమదత చరిగేదియుకలేదు
నర్మిదాపనోళ్ళ సహజగుణము!

సరస్వతీ పుత్ర పుట్టపర్తి

పిన్నానిగాని నీ పే
రిన్నాడు పుటప ర్తి! నిన్ను పినుజాల్సి వ
స్తున్నావు నీవు వెళ్లా
రన్నది క్రొత్తే మిగాదు ఆరాధ్యుండా!

సరస్వతీపుత్ర బిరుదమ్ము సార్థకమ్ము
అర్థకవు నీవు కాలోదు అతిశయోక్తి
శాస్త్రి పుటప ర్తి సాహిత్య చక్రవర్తి!
కైత నీసొత్తు, నీసొమ్ము కావ్యరచన!

ఎన్నోరకముల భాషలు
ఎన్నెన్నో శర్ణమాలు పిమందును నీ
పున్నెము, కవిలా కన్నయ
నిన్ను వరించింది నాకు నీవేనంది!

చదువవచ్చు వేద శాస్త్రాల వల్లింప
వచ్చు బద్దిలబ్ధవచ్చు, ఎన్నో
పరికములారదించవచ్చు, రానేరాదు
కవిత పూర్వజన్మ కర్మఫలము!

జిల్లావార్తలు (మరికొన్ని)

ఆర్.టి.సి. కి కృతజ్ఞత

ఇందుకూరుపేట మీదుగా నెల్లూరునుండి తూర్పు బిందివారిపాళెం రోడ్డుకు న డ పే బ స్సు ట్రిప్పులను యథాప్రకారం ఆరింటికి పున రుద్ధరించి ఉపకారం చేసినందుకు నెల్లూరు డిపోమేనేజరు, డివిజనల్ మేనేజరుగార్లకు శ్రీ తిరువీంది వెంకటసుబ్రహ్మణ్యం కవితా ధోరణిలో కృతజ్ఞతలు వెల్లడిస్తున్నారు.

కమిటీలో నారాయణరెడ్డి

మండల వ్యవస్థను అధ్యయనం చేసి, పునర్వ్యవస్థీకరణకు సూ చ న లు చే సే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వల్లూరి అనంతరాములు నియ మిం చి న సంఘంలో మన మర్రిపాడు మండలాధ్య క్షుడు శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి ఒకరు. కృష్ణ జి.ప్ర.వ. చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, కొల్లాపూరు శాసనసభ్యుడు శ్రీ కె. రామచంద్రరావు, మాజీ జిల్లా అభి వృద్ధి అధికారి శ్రీ వెంకటరావు—ఈ ముగ్గురూ కమిటీలో తక్కిన సభ్యులు.

సమస్యను కు ణ్ణ ం గా అధ్యయనం గావించి, అవగాహనచేసికొని విశ్లేషించ గలిగిన శ్రద్ధాసక్తులు,ఓపిక వున్న శ్రీ నారా యణరెడ్డి ఈ కమిటీ సభ్యత్వానికి ఎంతైనా అర్హుడు. అదృష్టంలేదుగాని, మండల అధ్య క్షుడుగా క్రిందపడివుండవలసిన వ్యక్తి కాదు నారాయణరెడ్డి!

భార్యను చంపాడు!

భార్యలను చంపడం, భర్తల నిరాదర ణకు నిరసనగా మౌనపోరాటాలు జరగడం, వరకట్న పులావులు, యు వ తు ల మాన భంగాలు... ఈరోజుల్లో ఇవివిశేషమైనవార్త లేమికాదు; మామూలై పోయాయి. అటు వం టి సాదాసీదావార్త ఇది.

నాగదాసరి వెంకటేశ్వర్లు, అతనిభార్య ... ఇస్మాయిల్ ... కదప జిల్లా చంద్రి పల్లి గ్రామం. అతడు రాపూరు తాలూకా లింగంపల్లిలో ఎవరిదగ్గరో వ్యవసాయ ప ను లు చేస్తున్నారట. అనుమానాలు, అభిప్రాయభేదాలవల్ల భార్యాభర్తలమధ్య వాదులేక్కిగా పొంచుండలేదట వెంకటే శ్వర్లు మెన్న స్వగ్రామంపోయి భార్యను మాయమాటలుచెప్పి 19 తేది రాత్రికల్లరూ వచ్చి సంగంవద్దదిగారట అనకట్ట తూముల వద్ద ఇద్దరూ ఘర్షణపడ్డారో ఏమో. భార్యను కాల్వలో త్రోసివేశారట; ఆమె పడినట్లు నమ్మించడానికి వెంకటేశ్వర్లుకూడా నీళ్లలో దిగి కేకలుపెట్టారట చుట్టుప్రక్కలవారు వచ్చి ఆడు అందించి అతన్ని గట్టుకు చేర్చారట. మొదట శ్రీ అర్తనాదం విని పించిందటగాని తర్వాత వినిపించలేదట. వెంకటేశ్వర్లు గట్టు ఎక్కగానే ప రు గు లంకించుకోబోయాడట. అక్కడ పౌరు డన్నా, తిలకంసిసా వుండడం గమనించి వెంకటేశ్వర్లును పట్టుకొని నాలుగు వుతికే సరికి నిజంచెప్పేశాడట! ఇన్నక్క శవం రెండురోజులతర్వాత తేలింది.

వెంకటేశ్వర్లు కోవూరు పోలిస్ అతిథిగా వున్నాడు.

కావలి ఎన్. జి. ఓ. లు

ఎన్. జి. ఒ. సంఘం నూతన్న కార్య వర్గ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను తల దన్నేంత ముమ్మర ప్రచారంతో వేడిగా వుద్రేకంగా జరిగాయి. కుల, మత, వర్గ తత్వాలన్నీ తీవ్రంగా వునిగొల్పబడ్డాయి. అప్పరాల్ 348 మంది సభ్యులు; అందులో ఓటింగులో పాల్గొన్నవారు 314 మంది. దీనికి ఇంత హడావుడి, ఆర్భాటం!

ఎన్నికసభకు జిల్లా కార్యదర్శి శ్రీ నాగభూషణరావు అధ్యక్షతవహించారు కా వ లి సంఘానికి అధ్యక్షుడుగా వై. సుందరరామరెడ్డి, జి. ఎ. ప్రసాదరావు కా ర్య ద ర్శి గా ఎన్నికైనారు. ముందు ఎట్లున్నా ఎన్నికమాత్రం ప్రశాంతంగా జరిగినది. ★

చెన్నా భయం
(8వ పేజీ తరువ)

చెన్నారెడ్డి పాలన అర్నెల్లు మాత్రమే నని పి సి సి అధ్యక్షుడు వల్లూరి అనంత రాములు అంతరంగికులవద్ద వ్యాఖ్యానిస్తు న్నట్లు తెలుస్తున్నది తనను బాధాలని రాజీవ్ గా దీ కి ల క స్థా నం లో పెట్టినట్లు ఆయన చెబుతున్నారట. రా జ ధా ని లో పి జనార్దనరెడ్డి, సుధీర్ కుమార్(శివశంకర్ కుమారుడు) ఇప్పటినుంచే చె న్నా రె డ్డి వ్యతిరేకధ్వని వినిపిస్తున్నారు.

ఇదంతా చూస్తుంటే ప్రతిపక్షం నుండి ఎలాంటి ప్రమాదంలేదని, ఇంటిశత్రువు బలంగావున్నాదని చెన్నారెడ్డి గ్రహించ వలసి వుంది.

మంత్రివర్గ ఏర్పాటులో డా॥ చెన్నారెడ్డి అతితెలివిగా ప్రవర్తించానుకుంటున్నా, రాజకీయ పరిశీలకులు అట్లా భావించడం లేదు. లోగడ ముఖ్యమంత్రిగా వుండగా, జి. సుధాకరరావును, సంగీతం వెంకట రెడ్డిని తొలగి దాడు. ఇప్పుడు వారిని చేర్చు కున్నారు చెన్నారెడ్డి పై ధ్వజమెత్తిన శ్రీనివాసులురెడ్డిని ఆయనకు ప్రత్యర్థిగా నిలచిన జనార్దనరెడ్డిని ఒకేగాటన కట్టేశారు

నాదెండ్ల భాస్కరరావు రోజా తన వర్గంవారిని చేర్చి మంత్రివర్గ ఏర్పాటుపట్ల అసంతృప్తిని ప్రకటిస్తున్నారట. ఇదంతా ఒకదానికి రావడానికి క సి స ం ఆర్నెల్లు పట్టొచ్చు.

ఈలోగా రాజకీయ పదవులు కట్టబెట్ట డానికి కౌన్సిల్ వస్తోంది. కార్పొరేషన్లు వుండనేవున్నాయి. రద్దయిన అకాడమీలు వస్తే కొందరు ఆత్రుతీయానికి ముందు కొస్తారు.

ఇదివరలో ముఖ్యమంత్రి కా గా నే రమీజాబీ ఉదంతంవల్ల మన రాజధానిలో కర్ఫ్యూ పెట్టాల్సివచ్చింది ఇప్పుడు ముఖ్య మంత్రి కాగానే నక్సలైట్ల బెడదతో చెన్నా రెడ్డి బెద్రరిణానికి తలవంచవలసివస్తున్నది. సింహం గడ్డిమేసినట్లయింది.

ఏమైనా వేసవిఎండల మంటల్లో చెన్నా రెడ్డి పవర్ కట్ను ఎదుర్కొనక తప్ప దేమో! ★

వెంకటగిరి పోలింగు
(8వ పేజీ తరువ)

129 ,,	330	228
130 అత్తివరం	232	311
131 ,,	187	278
132 మమ్మాయపాళెం	351	392
133 కుందాం	215	132
134 తిరుమలపూడి	256	371
135 అరిమేనిపాడు	269	428
136 ,,	241	381
137 గుర్రంకొండ	288	217
138 భువనగిరిపాళెం	187	171
139 పెదపరియ	351	312
140 చిలమానుచేను	503	278
141 నగుటూరు	290	299
142 భట్లకనుపూరు	247	241
143 ,,	211	213
144 కరబల్లవోలు	310	383
145 మనవాలి	337	287
146 మేనకూరు	320	337
147 ,,	236	372
148 ,,	231	419
149 బీమవరం	604	142
150 చిగురుపాడు	202	302
151 తిమ్మాతిఖాద్రిగ	258	171
152 గ్రద్దగుంట	422	406
153 నెమళ్ళపూడి	403	125
154 పున్నేపల్లి	279	502
155 పందలూరు	408	357
156 రాజుపాళెం	347	227
157 ఓజిలి	245	336
158 ,,	244	388
159 వెంకటరెడ్డిపాళెం	365	191
160 ఇలార్లపార్లపల్లి	382	87
161 కేశవరం	629	341
162 పద్దాలి	319	361
163 కుడిగొండ	312	336
164 ,,	244	308
165 ,,	293	385
166 మాదవరం	318	255
167 చిమత్తూరు	389	01
168 రాపూరూరు	354	351
169 ,,	267	388
170 కూచివాడ	680	49
171 కలిపేడు	147	266
172 అయ్యపరెడ్డిపాలెం	327	373

★

రాజీపడతానా?
(8 వ పేజీ తరువ)

తన అన్న ఎన్ సి సి కాంగ్రెస్లో చేర మని ఆ సభావేదికపైనుంచే ఆహ్వానించాడు. అయితే ఎన్ సి కూడా ఆ పిలుపును చెవిన పెట్టలేదు

ఎన్ సి లేనితే తెలుగుదేశంలో వున్న తనవారంతరూ ఇష్టకట్టుకుని కాంగ్రెస్లోకి వచ్చేస్తారన్నది మంత్రి ఆశ ఇప్పటి పరి స్థితిలో శ్రీనివాసులురెడ్డి తోడంటూలేని ఏకాకిగా వుండిపోతున్నారు - జిల్లా రాజ కీయాలలో! జిల్లాకు సంబంధించినంతవరకు అధికారులలో అయనమాట వేదవాక్కుగా చలామణి అయిపోతున్నప్పటికీ రాజ కీయంగా మొదటినుంచి కాంగ్రెస్లో వున్న వారెవరూ ఆయనతో కలవలేకపోతు న్నారు ఎమ్మెల్యేలందరూకూడా అదే పరిస్థితి ఆ పాత, శ్రీ రంగారెడ్డి తప్ప మంత్రి గారి ప్రక్కన ఆయన మనిషిగా తిరిగే వారులేరు. ముఖ్యమంత్రి దగ్గర తనకున్న అవకాశాన్ని తెలివిగా వాడుకుని జిల్లాలో పెత్తనం చెలాయించగల్గుతున్నారు తప్ప- మందిబలం వుండికాదు.

తాను జిల్లాలో ఒంటరివాడ్నని ముఖ్య మంత్రి గ్రహింపుకు వచ్చేలోగా మూక బలాన్ని సంపాదించుకోవాలన్నది ఆయన ప్రయత్నం. అందుకోసమే వై ఎస్ ఆర్ వంటి వారికి గాలం విసిరేసినట్లున్నాడు; కానీ రాజకీయ చేపలు గాలానికున్న ఎరను మి గేశేచప్ప, గాలానికి చిక్కుకునే తెలివి తక్కువని కావనే సంగతి ఆయనకు ఇప్పు డర్థమౌతు దనుకుంటాము. ★

సందోహం

చంద్రగ్రహణం

9.2.90 తేది శు క్ర వా ర ం రాత్రి 11.00 గంటల ను ం డి 2.20 గంటల వరకు పూర్ణ చంద్రగ్రహణం.

భీష్మ ఏకాదశి

5.2.90 తేది భీష్మ ఏకాదశి పర్వదినం.

ముహూర్తములు

4.2.90 తేది దశమి ఆదివారం రాత్రి 9.45 గంటలకు తులాలగ్నమున గృహ ప్రవేశమునకు సుముహూర్తము.

గ్రహణకారణముగ 6 తేది నుండి 13 తేది వరకు ఎటువంటి శుభకార్య ముహూర్త ములూ లేవు.

ఫిబ్రవరి తిథులు

మాఘమాసం-

3 శని	అష్టమి	ప. 12.05 గం. వ.
4 ఆది	నవమి	ఉ. 9.40 గం. వ.
5 సోమ	దశమి	ఉ. 7.35 గం. వ.
	భీష్మ	తరువాత పూర్తి ఏకాదశి
6 మంగళ	ద్వాదశి	రా. 3.30 గం. వ.
7 బుధ	త్రయోదశి	రా. 2.00 గం. వ.
8 గురు	చతుర్దశి	రా. 12.45 గం. వ.
9 శుక్ర	పూర్ణిమ	రా. 12.30 గం. వ.

-స్వ సంపాదకుల శ్రీనివాసులు ఎం.ఎ

అమలతో నాగార్జున పెళ్ళి

"శివ" చిత్రంలో నటిస్తున్నప్పుడు నాగార్జున అమలల ప్రణయం పరిణమించింది, పరిణయానికి దారితీసింది. నాగార్జునకు రామానాయుడు పుత్రిక వెంకటలక్ష్మితో ఇదివరకే జరిగిన వివాహం అందరికీ తెలిసిందే. (నాగార్జున సోదరితో డి. రామానాయుడి పుత్రుడు హీరో వెంకటేష్ కి వివాహం జరిగింది.) కొంతకాలం క్రితం నాగార్జున తన భార్యకు విడాకులిచ్చేశాడు. ఇప్పుడు అమల అల్వర్ తో జారిపడుతోంది. రెండుమూడు నెలలపాటు విశ్రాంతి పొందాక స్వస్థత చేకూరుతుందట. అటుపైన నాగార్జునతో పెళ్ళి. అమలమాత్రం తన తల్లిదండ్రుల ఆమోదం పొందింది. అమల కొత్త చిత్రాలు అంగీకరించడంలేదు.

నెల్లూరీయుడు అజీజ్ దర్శకుడయ్యాడు

నాటకరచయిత, నటుడు, రంగస్థల ప్రయోక్తగా అందరికీ తెలిసిన ఎం. ఎం. అజీజ్ "బావమరదళ్ళు" చిత్రానికి సహాయ దర్శకుడుగా సినిమారంగంలో ప్రవేశించి, కృష్ణ హీరోగా "చెప్పిందిచేస్తా", "కిలాడి కృష్ణుడు" చిత్రాలు నిర్మించాడు మూడేళ్ల

...హేమేంద్ర స్వామి చరిత్ర"ను విడుదల చేసినట్లే ఈసారి ఎన్నికలకు ముందు "విశ్వామిత్ర"ను విడుదలచేస్తే తన రూపేణా కాకుండా రాజకీయంగా ఓట్ల రూపంలోనూ ప్రయోజనం పొందవచ్చని ఆశించారు. దానితో దృష్టినంతా చిత్ర నిర్మాణంమీదనే కేంద్రీకరించి, వృత్తులన్నింటికీ వ్యక్తులకు మధ్య దూరాన్ని ఇంకా పెంచారు. దానిని నమ్ముకొని ఇతరసన్నా...

> ### మద్రాసు సినిమా వార్తలు

...హాలు చేయనందువల్లే రాను ఇటు రాష్ట్రానికి అటు కేంద్రానికి కాకుండా త్రిశంకు స్వర్గంలో వున్నానన్న బాధ లోపలున్నా పైకి ప్రశాంతంగా కనిపిస్తూ, "బద్రీనాథ్, కేదార్ నాథ్, హరిద్వార్, ఋషీకేశ్, రుద్రప్రయాగ్, శ్రీనగర్, జోషీమఠం ప్రాంతాలలో ఔట్ డోర్ షూటింగ్" అన్నారాయన. అట్లా పుణ్యక్షేత్రాలు దర్శించారైనా ఆయన తన అధికారదర్పాన్ని మరచిపోలారేమోనని తెలుగుదేశంపార్టీలోని కొం...

...ఇంకేముంది" అని రాము తీయబోయే చిత్రాలకు ఆంగ్లంలో పేరు పెట్టాడు.

సింగీతం దర్శకత్వంలో కమల్ నాలుగు పాత్రలు

డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు, హీరో కమలహాసన్ కాంబినేషన్ లో గతంలో వచ్చిన అమావాస్య చంద్రుడు, పుష్పకవిమానం, అపూర్వ సహోదరులు విశిష్టమైన చిత్రాలుగా ప్రశంసలందుకోవడమేకాక బాగా లాభాలనూ ఆర్జించిపెట్టాయి. ఇప్పుడు వీళ్ళిద్దరి సమ్మేళనంలో 'మైకేల్ మదనకామరాజన్' అనే తమిళ చిత్రం మొదలైంది. ఒకతల్లి ఒకకాన్పులో ప్రసవించిన నలుగురుబిడ్డలూ విధివైపరీత్యంవల్ల నాలుగుదిక్కులకు చెల్లాచెదరై, నాలుగువిధాలుగా పెరుగుతారు. ఒకరు కోటీశ్వరుడు, రెండోవాడు గాయకుడు, మరొకరు అగ్నిమాపకదళ శాఖలోఉద్యోగి, చివరివాడు వక్కా రౌడీ. ఈ నాలుగు పాత్రలూ పోషించే కమలహాసన్ సరసన రూపిణి, ఊర్వశి, ఖుష్బూ, మరొక కొత్త నటి నటిస్తున్నారు. కథ కమలహాసనే...

దర్శకుడైనమరొక నెల్లూరీయుడు

...పాటు అమెరికాలోని యూనివర్సల్ స్టూడియోలో పలుశాఖలను అవగాహన చేసుకున్నాక అక్కడి డాక్టర్ ఎ.వి. కృష్ణారెడ్డి కథ "అగ్నిసాక్షి"ని స్వీయదర్శకత్వంలో నిర్మించడానికి నిశ్చయించారు.

"విశ్వామిత్రుడు" ప్రోగ్రెస్

సరైన పరిపాలనా అనుమతి లేకుండా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (రూరల్) నుంచి 80 వేల రూపాయలు మంజూరు పొందిన "బ్రహ్మర్షి విశ్వామిత్ర" చిత్రం షూటింగ్ ఇప్పుడు పాకాన పడింది. స్టూడియో ముందు ఇదివరకటిలా సాయుధ పోలీసుభటులు, స్టూడియోలోపల గోధుమరంగు సఫారీ సూట్ లోరక్షకదళాలు లేవు. ఎన్. టి. ఆర్. వింపాదిగా షూటింగ్ సాగిస్తున్నాడు. "1991 వరకు మనదేశానికి సాంస్కృతికంగా సేవచేయదలిచాను భగవంతుడి ఆజ్ఞానుసారం 1991 లో నా తమ్ముళ్ళ ముందుకు మళ్ళీ వెళ్తాను," అన్నారాయన. అంతవరకు రైతన్న రథం మూలపడివుంటుదన్న మాట. 1984 లో ఎన్నికలకు ముందు "శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్ర...

...తరు భావిస్తున్నారు. ఇంద్రపదవిని ఢిల్లీ పీఠంతో పోల్చుకుని "విశ్వామిత్ర" చిత్రంలో ఈయన కొన్ని ఆవేశపూరితమైన ప్రసంగాలు చేస్తారు ఈ సంభాషణలను ఇప్పుడు వుంచుతారో. లేకో తెలీదు. మొత్తమ్మీద మే 28 న ఆయన పుట్టిన రోజున "విశ్వామిత్ర" చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నట్లుంది.

దూరదర్శన్ పై దాసరి ధ్వజం

"ప్రస్తుతం దూరదర్శన్ ఉత్తరాది సొత్తుగా పరిణమించింది. నేను దక్షిణాదికి చెందినవాడినైనందువల్ల నా 'విశ్వామిత్ర' సీరియల్ కు ఎన్నో ఆటంకాలు కల్పించి అర్ధాంతరంగా ఆపేశారు దూరదర్శన్ లో దక్షిణాదిపట్ల పక్షపాతధోరణి, అక్రమాల పట్ల రేపట్నే ఉద్యమానికి నేనే సారథ్యం వహిస్తాను" అన్నారు దాసరి నారాయణ రావు ఇటీవలం ఆవేశంతో.

ఆంగ్లంలో చిత్రాల పేర్లు

"టూ టౌన్ రౌడీ" స్ఫూర్తితో సుదర్శన చిత్రవారు "వన్ టౌన్ గూండా" అనే చిత్రాన్ని తీస్తారట సురేష్ ఆర్ట్స్ "బాడీగార్డ్", రవికుమార్ చిత్ర "మిస్... ...ప్రారాదు. ఇళయరాజా సంగీతదర్శకుడు, సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు,

చిత్రంపై రిట్

పోలీసువారి కుటుంబాల పరువు మర్యాదలకు భంగం కలిగించే రీతిలో ఉన్నందువ "పోలీసోడి పెళ్ళాం" చిత్రం విడుదలకు ముందే హైకోర్టులో విజయవాడ పోలీసు అధికారుల సంఘం దాఖలుపరచిన పిటీషన్ విచారణకుస్వీకరించబడింది. ఆ మేరకు ఆ చిత్ర నిర్మాతలకు, తత్సంబంధీకులకు నోటీసులు జారీచేయబడినట్లు పోలీసు అధికారుల సంఘం కార్యదర్శి తెలిపారు.

టి. సుబ్బరామరెడ్డి చిత్రం "సూర్య"

వెంకటేష్, మీనాక్షిశేషాద్రి నాయకా నాయికలుగా ఎ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో టిక్కవరపు సుబ్బరామిరెడ్డి నిర్మించే మహేశ్వరి-పరమేశ్వరి ఫిలిమ్స్ "సూర్య" సినిమా స్కోప్ చిత్రంలో శరత్ బాబు, సత్యనారాయణ, రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, అల్లురామలిం...

—కొరవ 11వ పేజీలో



"కిరాయి గూండా"లో రమ్యకృష్ణ

ప్రేక్షకుల ప్రాణాలు తోడేసే

ప్రాణానికి ప్రాణం

> ### చిత్ర సమీక్ష
> గ్రిద్దలూరు గోపాలరావు

చిత్రం పేరు బాగుంది. కవిగా కవిగా వుంది. చాలా బరువుగానూ విలువతోనూ వుంది. ఎందుచేతనంటే మానవ శరీరాని కంటే మానవప్రాణానికి మహోన్నతమైన ప్రాముఖ్యత వుందికాబట్టి.

"ప్రాణానికిప్రాణం" అని వినగానే ఏదోఒక త్యాగానికి ప్రాణం అర్పించారను కోవచ్చు. ఏదోఒక పరకార్యానికి ప్రాణం ఒడ్డి పోరాడినట్టు వూహించుకోవచ్చు. అంతేకాదు, ఏదైనా ఒకవస్తువును ప్రాణం కన్నా అధికంగా చూసుకున్నారనుకోవచ్చు. ఏదైనా ఒక విషయాన్ని ప్రాణప్రదంగా భావించారనుకోవచ్చు.

"ప్రాణానికిప్రాణం"- అన్న విలువైన పేరుపెట్టుకున్న ఈ చిత్రంలో ప్రాణత్యాగధనమూ కనపడదు, ప్రాణానికి ప్రాణంఒడ్డే వీరధర్మమూ కనపడదు ఈ పేరును మరో లౌకికార్థ అర్థంతో రంగరించారు. పగ, ప్రతీకారం, కక్ష సాధింపు చర్యలతో ఇద్దరు యువకుల ప్రాణాలను ఉరిశిక్షకు గురిచేశారు హీరో (బాలకృష్ణ) తల్లి (వాణిశ్రీ) చట్టంపరిధిలో విలన్ (సత్యనారాయణ) కుమారుని ప్రాణానికి ఉరివేయిస్తే, ఆ విలన్, ప్రతీకార చర్యగా హీరో ప్రాణానికి ఉరిశిక్ష పడేట్టు చేస్తాడు. పగ, ప్రతీకారం వంటి మామూలు పాతవిషయాల కారణంగా ఈ చిత్రం ప్రాణానికి గూడా మరణశిక్ష పడినట్టయింది.

చిత్రానికి ప్రాణం కథ కావచ్చు, నటీనటుల నటనాసామర్థ్యం కావచ్చు కొన్ని సమయాల్లో మాటలు, పాటలు, సంగీతం చిత్రానికి ప్రాణప్రతిష్ఠ చెయ్యొచ్చు. మరి కొన్ని సమయాల్లో ఫైటింగులు, డాన్సులు ఇతర సాంకేతిక వైపుణ్యాలు చిత్రానికి ప్రాణంపోయవచ్చు. కాని వీటిల్లో ఏఒక్క అంశంగూడా ఈ చిత్రానికి ప్రాణంగా నిలువలేకపోయింది. ఈ చిత్రానికి ప్రాణం పోసేందు నిర్మాత డి. విజయసారథి,

—కొరవ 11 వ పేజీలో

•• సంస్మరణ



పొక్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డిగారు

అల్లిపురం.

పరమపదించి 5.2.90 నాటికి సంవత్సరం గడిచింది.

ప్రథమ వర్ధంతి సందర్భంలో వారి పవిత్రాత్మకు చిరశాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-కుటుంబ సభ్యులు

పినాకినీతీరం (2 వ పేజీ తరువాత)

[illegible]

[illegible]

[illegible]

జనవాణి

(8వ పేజీ తరువాత)

గరిమెళ్ళ సాహిత్యంపై రాష్ట్రీ సదస్సు జరపడం, ఆంధ్ర ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రశంసించడం అవసరమని భావిస్తున్నాము.

అలాగే, గరిమెళ్ళ కుటుంబీకులు దుర్భర దారిద్ర్యంతో బాధపడుతున్నారు. వారికి తగిన సహాయంచేయడం తెలుగువారి బాధ్యత. ప్రభుత్వం వారికి స్వాతంత్ర్య యోధులకిచ్చే సహాయం రక్షణం అంద చేయాలి! సత్యనారాయణ కుటుంబం విదు నామా—

పొన్నంగర్ల ప్రభావతి
76, స్టేడియంపేట 8వ వీధి
విజయనగరం - 531202

—వావిలాల గోపాలకృష్ణయ్య
మహీధర రామమోహనరావు,
పరకాల పట్టాభిరామారావు
విజయవాడ

★

టోల్ గేట్

(5వ పేజీ తరువాత)

ఆయన తనను ప్రైవేట్ కార్యాలయం నుండి, చక్కెరఫ్యాంగరీదారికే రెగ్యులర్ డివిజన్ వైష్ణవాలయాలకు బదిలీ చేయించమని ఏలిన వారికి మొర పెట్టుకుండే. ఆ దొరవారి వార సులు టోల్‌గేట్‌ను రక్షితగా కోరారట; అందువల్లనే ఆ అధికారి ఇంత నాటకమాడి కాంట్రాక్టర్‌కు 12 లక్షల లాభం చేకూర్చా రని చెప్తున్నారు. వేలంపాట సక్రమంగా జరిపివుంటే అదను పక్షం 28 లక్షలైనా ప్రభుత్వానికి జమ అయ్యేదని అనుకోవచ్చు అంటనా!

★

రుణాల మాఫీ

(4వ పేజీ తరువాయి)

[illegible] ... "...ఇప్పుడు ప్రభుత్వపు రద్దు చేయాలని నిర్ణయించిన ... [illegible]"

మా సంపాదకీయంలోని పై వాక్యాలను చదివితే ... [illegible] ... అవగాహన ఉన్న ... [illegible]

[illegible]

రద్దు అనే కార్యక్రమం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ... [illegible] ... రైతు ... [illegible]

[illegible] ... తెలుగుదేశం ప్రభుత్వం ... [illegible]

★

చిత్రసమీక్ష

(8వ పేజీ తరువాయి)

దర్శకుడు ... [illegible] ... దర్శకుడు ఎన్నో చిత్రాలలో చూపిన అవే టెక్నిక్కులు, అవే డ్యాన్సులు, అవే ఫైటింగులు ... [illegible] ... ప్రాణాంతకంగా తయారయ్యాయి.

పన్నెండులో అంతో ఇంతో కనిపించేది ... [illegible] ... "ఆకాశంమీద తకాతకా ముద్దంట" అనే పాటలో వేటూరి భావకవితా శిల్పం.

★

సినిమా

(9వ పేజీ తరువాయి)

గయ్యాళి ... [illegible] ... సంగీతం: ... [illegible] ... కెమెరా: పి. ఎస్. ప్రకాష్.

నాగార్జున-గౌతమి జంటతో రెండు చిత్రాలు

[illegible] ... దర్శకత్వంలో ... [illegible] ... నాగార్జున సరసన గౌతమి నాయిక. మాటలు: ... సంగీతం: ... [illegible] ... కెమెరా: పి. శ్రీరాం.

నాగార్జున, గౌతమి జంటతో ... [illegible]

చిత్రానికి ఎ. కోదండరామిరెడ్డి దర్శకుడు. కథ: పల్లవి మౌ ... [illegible]

మరికొన్ని చిత్రాల టైటిల్స్

"[illegible]" ... [illegible]

రెండక్షరాల పేర్లు

భరత్ దర్శకత్వం వహించే చిత్రం "స్వేచ్ఛ". కె. ఎస్. ఆర్. దాస్. దర్శకత్వం "ధర్మ". ఇలా రెండక్షరాల టైటిల్స్ ఇలా రాబోతున్నాయి.

బాలు సరసన రాధిక

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ... [illegible] ... వసంత్ తొలిసారిగా దర్శకత్వం వహించే "కేళికే కల్యాణి" చిత్రంలో బాలు హాస్య ప్రధాన పాత్ర ... [illegible] ... ఇందులో ఆయన సరసన రాధిక నాయిక.

చిరంజీవి 'గడ్డం' పెంచుతున్నాడట

"[illegible]" చిత్రం కోసం దాసరి మీసాలు తీసేస్తే ... [illegible] ... చిరంజీవి ... గడ్డం పెంచుకున్నాడనేది న్యూస్. సినిమా పత్రికలకు వారంవారం ఏవో ఒక వార్తలు కావాలి. అటువంటి వార్తలను సృష్టించడానికి తోడ్పడుతున్నారు సినిమాజీవులు. కాని, ఇలాంటి వార్తలే ప్రతి సినిమా వారపత్రికలోనూ వస్తే ఎలా? పాఠకులకు బోర్ కొట్టదూ?

దర్శకుడికే అగ్రతాంబూలం

"కార్మికులు జాగ్రత్త" డబ్బింగ్ చిత్రం హిట్ అయినట్లే లెక్క. దీని తమిళ మాతృక "పుదుపుదు రాగంగళ్" తమిళనాడులో సూపర్ హిట్ అయింది. అది ప్రదర్శింపబడే మద్రాసులోని ఎ. వి. ఎం. రాజేశ్వరి థియేటర్ ఎదుట ... డైరెక్టర్ ... భారీ కటౌట్ ... [illegible] ... దర్శకుడే ప్రధానమని తమిళ ప్రేక్షకుల విశ్వాసం.

ఫార్ములాలు మారాలి

ఇంతవరకు కమర్షియల్ చిత్రాలు ఒక ట్రెండ్‌లో వచ్చాయి. ఫైట్లు, బ్రేక్ డ్యాన్సులవల్ల క్రేజ్ తగ్గింది. ఏదో ఒకటి తీసేస్తే ప్రేక్షకులు చూసే పరిస్థితి పోయింది. ... [illegible]

★

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ... [illegible] ... నా భాగం ... [illegible]

నెల్లూరు మండలం ... గ్రామ సర్వే నం. 60/2 లోని 31 అంకణముల ఖాళీస్థలము (ప్లాటు నం. 4 మరియు ప్లాటు నం. 20డ)లో సమిష్టిన నా భాగం 15½ అంకణములు

-[illegible] వెంకటేశమ్మ

In the Court of the Subordinate Judge Nellore.

I A 295/89

O. S. No. 85/89

Punuru Sujathamma and others -Petitioners

Vs.

3. Smt. Lavaku Soujanya, K. Reddy and others -Respondents

పై నంబరు ... [illegible] ... Smt. Lavaku Soujanya K. Reddy ... [illegible]

... పై ... 9.8.90 ... 10.30 ... [illegible]

... తేదీ 9.8.90

-N. Sreenivasulu Reddy
Advocate for Plaintiffs

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నెల్లూరు జిల్లా ... [illegible] ... 18-1-90 తేది ... రాత్రి స్వర్గస్తులైనారు.

[illegible]

సర్వే నంబరు	విస్తీర్ణము
1) 380	[illegible]
2) 382/3	[illegible]

పై 1, 2 [illegible] భూమికి హద్దులు.

[illegible]

సర్వే నంబరు	విస్తీర్ణము
3) 686/1	య 1.77 [illegible]

4) [illegible] ... సం. 1-62 ... (పై అంకెస్తుగల) సమిష్టిన 1/2 వ భాగం.

-పి. ప్రభాకరశాస్త్రి
అడ్వకేట్, [illegible]

• శ్రద్ధాంజలి •

మా ఆత్మబంధువు, శ్రేయోభిలాషి, కారుణ్యమూర్తి, స్నేహశీలి,
సహృదయుడు, కార్యదక్షుడు అయిన ఇంజనీర్ శ్రీ జి.కె. రెడ్డి
(శ్రీ గునపాటి వేణుగోపాల కృష్ణారెడ్డిగారు) ఇక మాకు లేరు
వారి ఆత్మశాంతికి మేమెప్పుడూ భగవన్నామ స్మరణ చేయుచుందుము.

జననం
1_7_1924



మరణం
30_1_1990

శ్రీ జి. కె. రెడ్డిగారు

రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ (మెకానికల్) ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్

భార్య : బుజ్జమ్మ కొడుకులు-కోడళ్ళు : శివప్రసాదరెడ్డి-రజని; రాధాకృష్ణారెడ్డి-ఇందిర
అన్నదమ్ములు-వదినెలు : గునుపాటి సుబ్బరామరెడ్డి-రుక్మిణమ్మ; గునుపాటి రామచంద్రారెడ్డి-కాంతమ్మ; శ్రీమతి కాంతారెడ్డి (వదిన)
గునుపాటి శ్రీనివాసులురెడ్డి-సులోచనమ్మ; గునుపాటి రంగారెడ్డి-కాంతమ్మ

కుమార్తెలు-అల్లుళ్ళు : ఇందిర-టి. సుబ్బరామిరెడ్డి హైమ-వి. వసంతకుమారరెడ్డి ప్రతిమ-ఎం. మోహనరెడ్డి
అక్క-చెల్లెళ్ళు-బావలు : రుక్మిణమ్మ-టి. బాబుల్ రెడ్డి; పద్మావతమ్మ-డి. చెంచురామరెడ్డి

టి. చంద్రశేఖరరెడ్డి MP. టి. రాజగోపాలరెడ్డి, జి. వి. క్రిష్ణారెడ్డి, జి. జనార్ధనరెడ్డి, డి. శేషారెడ్డి, జి. రామమోహనరెడ్డి
జి. పద్మనాభరెడ్డి, జి. శ్రీధరరెడ్డి, జి. శివకుమారరెడ్డి, జి. ఆదిత్యకుమారరెడ్డి, జి. భరతరెడ్డి
మరియు మనుమలు, మనుమరాండ్రు, బంధుమిత్రులు.

పెద్దకర్మ, శనివారం 10_2_1990 తేదిన శ్రీనగర్ కాలనీ, హైదరాబాదులో స్వగృహమునందు జరుపబడును.